జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ శనివారం 25 ఏప్రిల్ 2026 సంపుటి : 01 సంచిక : 293 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## 'అకృత్యాల నుంచి ఆడబిడ్డలకు విముక్తి కల్పిస్తాం'

- బంగాల్ మహిళలకు ప్రధాని మోదీ హామీ?
- బంగాల్ మహిళా ఓటర్ల మద్దతు కోరిన ప్రధాని మోదీ
- "టీఎంసీ ఒక మహిళా వ్యతిరేక పార్టీ
- బీజేపీ మహిళా నేతృత్వంలోని అభివృద్ధి నమూనాపై పనిచేస్తుంది
- బీజేపీకి ఓటు వేస్తే ఆడబిడ్డలపై జరుగుతున్న అకృత్యాల నుంచి విముక్తి లభిస్తుందని వెల్లడి

# ప్రతీ కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దుతా..

- రాజకీయాల్లో నేరగాళ్లతో పోరాడాల్సిన పరిస్థితి వచ్చింది
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌ల శిక్షణా తరగతులకు హాజరైన సీఎం చంద్రబాబు
- సమకాలీన రాజకీయాలపై అవగాహన కల్పించుకోవాలని దిశానిర్దేశం
- కిల్లర్ పార్టీతో అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచన



**అమరావతి**

గొడ్డలి పార్టీ చేసే అరాచకాలను అనునిత్యం ప్రజలకు వివరిస్తూనే ఉండాలని సీఎం చంద్రబాబు నేతలకు దిశానిర్దేశం చేశారు. కిల్లర్ పార్టీతో అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో క్లస్టర్ ఇంఛార్జ్‌ల శిక్షణా తరగతులకు సీఎం హాజరయ్యారు. శిక్షణా తరగతులకు వచ్చిన క్లస్టర్ ఇన్ఛార్జులతో కాఫీ కబుర్లు కార్యక్రమం నిర్వహించారు. పార్టీ సిద్ధాంతాలు, పార్టీ సంస్థాగత బలోపేతం ప్రభుత్వ పథకాలు వంటి అంశాలను ప్రస్తావించారు. ప్రతీ కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దుతామని కేడర్ దాన్ని అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి - మిగతా3లో

## మూడు రోజుల పాటు స్పెషల్ అసెంబ్లీ




- మహిళా రిజర్వేషన్‌పై బిల్లు తిరస్కరణపై సీఎం చంద్రబాబు వార్
- మహిళా బిల్లుపై ఇండి కూటమిని అసెంబ్లీలో ఎండగట్టనున్న చంద్రబాబు
- విశాఖ-విజయవాడ-తిరుపతిలో స్త్రీ శక్తి సభలు
- 1996 నుంచి కాంగ్రెస్ అడ్డు పడుతుందని మహిళా బిల్లుపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**అమరావతి**

మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఇండి కూటమి పక్షాల తీరును అసెంబ్లీ వేదికగా ఎండకట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఇందుకనుగుణం వచ్చే 10రోజుల్లో అసెంబ్లీని దాదాపు 3రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశపరచాలని భావిస్తున్నట్లు తెలిపారు. విశాఖ-విజయవాడ-తిరుపతి బహిరంగ సభల నిర్వహణతో పాటు నియోజకవర్గాల స్థాయిలో ఎమ్మెల్యేలు సమావేశాలు నిర్వహించి మహిళల్ని చైతన్య పరిచే కార్యక్రమాల పై కార్యాచరణకు త్రిసభ్య - మిగతా3లో



## బీజేపీ చేరిన రాఘవ్ చడ్డా

- త్వరలో కేంద్ర మంత్రి పదవి దక్కే అవకాశం!
- 'ఆప్ పార్టీలోని 2/3వ వంతు ఎంపీలు బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు'
- రాఘవ్ చడ్డా కీలక వ్యాఖ్యలు



## బంగాల్ తొలిదశ ఎన్నికల్లో రికార్డు స్థాయి ఓటింగ్

- హర్షం వ్యక్తం చేసిన సీఈజ
- ఎస్ఐఆర్ తర్వాత ఓటరు జాబితాలో పేర్ల చేరిక కోసం విచారణ కోరేవారికి ప్రాధాన్యతనిస్తూ విచారణ చేపట్టాలి
- అప్పీలేట్ ట్రిబ్యునళ్లకు సుప్రీంకోర్టు ఆదేశం

2

# వైద్య రంగంలో కృత్రిమ మేధ




- ఏపీలో ఏఐ ఆధారిత వైద్యసేవలతో ఎన్నో ప్రయోజనాలు
- మంత్రి సత్యకుమార్ వెల్లడి
- ఏపీ మెడ్‌టెక్ ఛాలెంజ్ విధానంలో ఆవిష్కరణలకు ప్రోత్సాహం
- పనితీరుపై అధ్యయనం, ఉత్తమ సంస్థల ఎంపికకు కసరత్తు
- అమరావతిలో త్వరలో సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించిన మంత్రి సత్యకుమార్

**అమరావతి**

వైద్య రంగంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెరుగుతోంది. వ్యాధుల నిర్ధారణ నుంచి చికిత్స వరకు అన్నింటికీ ఈ సాంకేతికతను వైద్యులు అందిపుచ్చుకుంటున్నారు. ఇప్పటికే పలు దేశాల్లో ఏఐ క్లినిక్‌లు సైతం అందుబాటులోకి రాగా ఇప్పుడు ఏపీలో సైతం ఈ తరహా వైద్య విధానాలను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఏపీలోని 18 ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అందజేస్తున్న కృత్రిమ మేధ ఆధారిత వైద్య సేవలను సత్ఫలితాలను ఇస్తున్నాయని వైద్యారోగ్య, అదే విధంగా కుటుంబ సంక్షేమ శాఖ ఈ సందర్భంగా వెల్లడించింది. ఏపీ మెడ్‌టెక్ ఇన్నోవేషన్ ఛాలెంజ్?ను ప్రభుత్వం ప్రకటించిన అనంతరం 297 అంకుర సంస్థల నుంచి దరఖాస్తులు వచ్చాయని, క్యాథ్ కమిటీ మూడంచెల పరిశీలన తర్వాత మొత్తం 18 సంస్థలను వైద్యారోగ్య శాఖ ఎంపిక చేసిందని పేర్కొంది. పలు సంస్థలు డయాగ్నోస్టిక్ టూల్స్, పోర్టబుల్ పాయింట్ - మిగతా3లో




## డ్వాక్రా మహిళలకు గుడ్ న్యూస్

- 22 లక్షల మందికి 'అభయహస్తం' నిధులు
- అభయహస్తం నిధులు తిరిగి మహిళలకు అందించేలా కూటమి ప్రభుత్వ నిర్ణయం
- 22 లక్షల మంది డ్వాక్రా మహిళలకు భారీ ఊరట కల్పించేలా చర్యలు

**అమరావతి**

వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటుందని రూపాయి రూపాయి కూడబెట్టుకున్న డ్వాక్రా మహిళల సొమ్మును తిరిగి వారికే అందజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం దారి మళ్లించిన అభయహస్తం - మిగతా3లో



## డిసెంబర్ నుంచి అడ్డంకులు లేని టోలింగ్ వ్యవస్థ

- లాజిస్టిక్స్ ఖర్చును తగ్గించడానికి భారత్ మంచి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సి ఉంటుందని వెల్లడి
- నిబంధనలను పాటించని పక్షంలో ఉల్లంఘించిన వారికి ఇ-నోటీసులు జారీ



## ఇరాన్‌కు ప్రారంభమైన విమాన సర్వీసులు

- భారతీయులకు కీలక సూచన జారీ చేసిన ఇండియన్ ఎంబసీ
- భూ మార్గం ద్వారాగానీ, వాయు మార్గం ద్వారాగానీ ఇరాన్ ప్రయాణించడం శ్రేయస్కరం కాదు



## బంగాల్ తొలిదశ ఎన్నికల్లో బీజేపీకి 110 సీట్లు

- బంగాలీ మాట్లాడే వ్యక్తికే సీఎం బాధ్యతలు: అమిత్ షా
- తొలి దశ పోలింగ్‌లోనే 110కిపైగా స్థానాలు గెలుస్తామని అంచనా
- మే 5 తర్వాత బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందన్న విశ్వాసం
- భయం నుంచి భరోసా దిశగా ఓటర్ల ప్రయాణం ప్రారంభమైందని వ్యాఖ్య

## ప్రమాదవశాత్తు కింద పడిన వ్యక్తిని పరామర్శించిన బీసీ ఇందిరమ్మ



**బనగానపల్లె ఎప్రిల్ = 24 ప్రజాజ్యోతి** జనసేన పార్టీ బనగానపల్లె నియోజకవర్గ నాయకులు భాస్కర్ గారి తండ్రి శ్రీ క్రిష్ణమూర్తి ప్రమాదవశాత్తు కిందపడడంతో కాలుకు ఫ్రాక్చర్ అయి శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి భాస్కర్ గారి నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## 26న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు విజయవంతం చేయండి.





**నంద్యాల (రుద్రవరం. ) ప్రజాజ్యోతి రిపోర్టర్ భాస్కర్** ఈనెల 26వ తేదీ ఆదివారం నాడుశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు ఏదుల బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరంలోని భాస్కర నందీశ్వర ఆలయంలో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం 14 వ ఆరాధన ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకం నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు. కావున గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పెనుగాలి బీభత్సం సృష్టించినా ఆగని దానధర్మాచారిటబుల్ ట్రస్ట్.




**నంద్యాల( సిరివెళ్ల)ఎప్రిల్ 24 ప్రజాజ్యోతి( రిపోర్టర్ భాస్కర్)** సిరివెళ్లలో పెను గాలి బీభత్సం సృ ష్టించిన అకాల వర్షం అధికంగా కురిసిన దానధర్మా చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుద్ధ జల చలివేంద్రం ఆగదని నిత్యం కొనసాగు తుందని నంద్యాల జిల్లా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అన్నెం నాగమల్లేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సిరివెళ్ల మండల కేంద్రంలోని సిరివెళ్ల మెట్టవద్ద గల 40 వ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు పక్కన గల దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ చలివేంద్రం పెనుగాలి బీభత్సానికి వర్షానికి గాలి వాన దెబ్బకు చలువ పందిర్లు చలువ కుండలు ధ్వంసం కావడం జరిగింది. వెంటనే స్పందించిన జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని నూతనంగా చలువ పందిరిని వేయించి నూతన చలువ కుండలు తెప్పించి పునరుద్ధరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగ మల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు 500 మందికి పైగా ప్రజల దాహం తీరుస్తున్నటువంటి దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ చలివేంద్రం ప్రజల కోసం వడదెబ్బ నివారణ కోసం అధిక ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం పొందేందుకు శుద్ధ జల చలువ నీటి చలివేంద్రం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. చలివేంద్రాన్ని పునరుద్ధరించిన సందర్భంగా వీరారెడ్డి పల్లె, వెంకటాపురం, సిరివెళ్ల ,గోవింద పల్లె, ఖాదరబాధర, వెంకటేశ్వరపురం, కోటపాడు, యాలూరు,కామినేని పల్లె ప్రజల తదితర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కాళికామాత అమ్మవారి దేవాలయ అభివృద్ధి కోసం కకోగంటి సత్యం ఆధ్వర్యంలో లక్ష 50 వేల రూపాయల చెక్కు పంపిణి....!!



**జి.కొండూరు :( ఏప్రిల్ 24,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి.కొండూరు మండల పరిధిలోని కవులూరు గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ కాళికామాత అమ్మవారి దేవాల య అభివృద్ధి కోసం ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ దేవాలయ కమిటీ నిర్వాహకులు 1,50,000 చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోగంటి సత్యనారాయణ (సత్యం )తన కులాలకు మతాలకు అతీతంగా ఉంటానని అన్ని మతస్తుల దేవాలయంలో సందర్శిస్తానని తెలిపారు. సమాజ అభివృద్ధి కోసం తన వంతు సేవలంది స్తానని కోగంటి సత్యం తెలిపారు. పేద వర్గాలకు దేవాలయాలకు ధనవంతు విరాళాలు అందిస్తుండడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కాళికామాత అమ్మవారి దేవాలయం ముందు.... ముందు ఎంతో అభివృద్ధి చెందాలని కోరారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ,సహకారాలు అందిస్తానని కోగంటి సత్యం తెలిపారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బొర్రా శ్రీనివాసరావు, బొర్రా కోటేశ్వరరావు గరిమెళ్ళ రామా రావు,పొందుగుల రాంబాబు, గ్రామ ప్రజలు,తదితరులు సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల భాగ్యస్వామ్యంతో గ్రామ అభివృద్ధి సాధ్యం...




**నంద్యాల మహానంది ఎప్రిల్ 24 ప్రజాజ్యోతి (రిపోర్టర్ భాస్కర్)** నంద్యాల జిల్లా (మహానంది) ప్రజల భాగ్యస్వామ్యంతో గ్రామ అభివృద్ధి సాధ్యమని పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ పేర్కొన్నారు.మహానంది స్వర్ణ సచివాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.గ్రామంలో పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి, స్వచ్ఛతను పెంపొందించాలన్నారు. అనంతరం ప్రజలకు డస్ట్ బిన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చలమయ్య, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున రావు, కుంచపు రమణ, పటాల శ్రీనివాసులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోవెలకుంట్ల లో రైళ్లు నిలబడాలి రైలువ్వే స్టేషన్ లో త్రాగునీరు మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలి




**నంద్యాల( కోవెలకుంట్ల)ఎప్రిల్24 ప్రజాజ్యోతి (రిపోర్టర్ భస్కర్)** నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ గారి అయినటువంటి శ్రీమతి బైరెడ్డి శబరి గారిని వారి ఆఫీసు నందు కలవడం జరిగింది ఈ సందర్భంలో కోవెలకుంట్ల మండల కేంద్రం రైల్వే స్టేషన్ నందు గుంటూరు తిరుపతి గుంటూరు వెళ్ళు రైలుకు శాశ్వతమైనటు వంటి స్టాప్ ను కోవెలకుంట్ల నందు కల్పించేలా కృషి చేయాలని అలానే రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ప్రజల సౌకర్యార్థం త్రాగునీరు,మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని,భవిష్యత్తులో నడపబోతున్నటు వంటి ఏ రైలు సర్వీస్ నైన కోవెలకుంట్ల నందు నిలుపుదల చేసేలా కేంద్ర రైల్వే శాఖ వారికి ప్రతిపాదనలు పంపాలని కోరడం జరిగింది వీటితోపాటు జిల్లాల నిర్మించబడుతున్నటువంటి వివిధ రహదారులను జాతీయ రహదారులుగ గుర్తించేలా మరియు నాలుగువరసల రహదారులుగ విస్తరించేలా రాష్ట్రాన్ని ప్రభుత్వాన్ని మరియు కేంద్ర ప్రభుత్వంను ఒప్పించేలా కృషి చేయాలని కోరడం జరిగింది నంద్యాల జిల్లాలో అత్యంత కీలకమైన మరియు చాలా కాలం గా పెండింగ్ లో ఉన్నటువంటి నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రైతుల మరియు జిల్లా ప్రజల దాహార్తిని తీర్చాలని వినతి పత్రం ద్వారా కోరడం జరిగింది

## మండుటెండలో రైతన్న

**పట్టించుకోని కేసీ కెనాల్ నీటిపారుదల అధికారులు**



**నంద్యాల ఎప్రిల్ = 24 ప్రజాజ్యోతి రిపోర్టర్ భాస్కర్** కానాల గ్రామ చెరువు తూము మూసివేసినందున ఆ చెరువు కింద పారే 2500 ఎకరాల పంట భూములు. పి ఢ్న డి కాలువను తక్షణమే పునరుద్ధరించి పంట పొలాలకు నీరు అందేలా చర్యలు చేపట్టి..రైతు చిన్న హుస్సేనయ్య న్యాయం జరిగేంతవరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఎ ఐకేయస్) ఉంటుంది అని .సోమన్న తెలిపారు

## అనంతపురము ఆర్డిటి కేంద్ర కార్యాలయంలో మాంఛో ఫెర్రర్ ని కలిసిన వ్యవస్థాపక అధ్యక్షులు వంకరాజుకాలువ.వెంకటేసు

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో**

23-04-2026న అనంతపురము జిల్లా ప్రధాన కేంద్రంలో గల కేంద్ర కార్యాలయంలో ప్రోగ్రామ్ డైరెక్టర్ గౌరవనీయులు పెద్దలు శ్రీ మాంఛో ఫెర్రర్ ని మర్యాధపూర్వకంగా కలిసిన ఐక్య మాదిగ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు వంకరాజుకాలు వ. వెంకటేసు. ఈ కార్య క్రమంలో మాంఛో ఫెర్రర్ ని నాయకులు పూలమాలలు, శాలువాలలతో ఘనంగా సత్కరించారు. మాంఛో ఫెర్రర్ గారితో వ్యవస్థాపక అధ్యక్షులు వంకరాజు కాలువ. వెంకటేసు మాట్లా డుతూ పామిడి లో అప్రూవ్ కొరకు 100 గంటలు, 13 రోజుల రిలే నిరాహార ధీక్షలు విజయవంతం తద్వారా కేంద్రం రెన్యువల్ ఇచ్చిన సంతోషాలు మరియు భవిష్యత్ =ఱ సహాయ కార్యక్రమాల విషయాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు తపాల. లక్ష్మీ, వంకరాజుకాలువ. వెన్నెల, మాముదూరు ఓబుళపతి, వంకరాజుకాలువ. కేశవ, నాగశేఖర్, గజరాంపల్లి. సుధాకర్, జన్నే రామాంజినేయులు, తలారి సురేష్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు






## వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా ఈరోజు చలివేంద్రం ఏర్పాటు



**మెలియాపుట్టి (ప్రతినిది ) ప్రజా జ్యోతి ఏప్రిల్ 24** మెలియాపుట్టి మండల కేంద్రంలో మన ప్రియతమ శాసనసభ్యులు గౌరవ శ్రీ మామిడి గోవిందరావు(ఎంజీఆర్) గారి సౌజన్యంతో స్థానిక ఆల్ ఆంధ్ర రోడ్డు జంక్షన్ మరియు చింతల గాదన్ గారి చెరువు వద్ద చలివేంద్రంల ను ఏర్పాటు చేసి ఉపాధి వేతన దారులకు, నిత్యము ప్రయాణిస్తున్న ప్రయాణికులకు చల్లని మజ్జిగ మరియు కూలింగ్ వాటర్ ను శ్రీకాకుళం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ (కార్యనిర్వాహణ కార్యదర్శి) అనపాన రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో పెద్ద పద్మాపురం మాజీ సర్పంచ్ మాలతి జయలక్ష్మి, రిటైర్డ్ ప్రొఫెసర్ మాలతి హరికృష్ణ, టిడిపి నాయకులు మాలతి శ్రీధర్, గిరిజన నాయకురాలు బైరసింగి. ధరణి దుక్క. శంకర్ రెడ్డి, నక్కల సీతయ్య రెడ్డి ,గాలి రామారావు, గాలి రామకృష్ణ, కమ్మ కట్ల మణి, ముల్లేటి శ్రీనివాసాచారి జన సైనికుడు పట్నాన ఈశ్వర్ రెడ్డి స్థానిక యువకులు మరియు ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ చాణిక్య, ఉపాధి హామీ మెట్లు దల్లి సుమారెడ్డి బి. సుధీర్ కుమార్ స్థానిక పెద్దలు పాల్గొన్నారు

## రట్టిని గ్రామంలో పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు



**మెలియాపుట్టి (ప్రతినిది ) ప్రజా జ్యోతి ఏప్రిల్ 24** పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు శ్రీ మామిడి గోవిందరావు గారి ఆదేశాల మేరకు ప్రత్యేక గ్రామంలో అంబరాన్ని అంటిన పంచాయతీరాజు సంబరాలు మరియు గ్రామ సభ నిర్వహించడం జరిగింది గ్రామంలో పలు అభివృద్ధి పనుల కోసం ప్రజల నుంచి సలహాలు తీసుకోవడం జరిగింది, వాటర్, డ్రైనేజీలు, విద్యుత్, శానిటైజేషన్ పలు సమస్యల పైన అధికారులకు తెలియజేయడం జరిగింది అతి తక్కువ రోజుల్లోనే వాటి పరిష్కారం చేస్తామని అధికారులు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీంద్ర జెన్న, డైరెక్టర్ చింతల ప్రశాంత్, మీలా మున్నా ఫీల్డ్ అసిస్టెంట్ లింగరాజు, ఆశ వర్కర్, తోమాలి జెన్న, మీలా నరేష్, నీలకంటూ, భైరగి, మహిళలు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూమా శోభా నాగిరెడ్డి 12వ వర్ధంతి సందర్బంగా ఘనంగా నివాళులు అర్పించిన టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు శకుంతలమ్మ



**ఆళ్లగడ్డ సిరివెళ్ల( కోటపాడు ) ప్రజాజ్యోతి ఎప్రిల్ = 24 రిపోర్టర్ యస్.భాస్కర్** శోభ నాగిరెడ్డి వల్ల ఆళ్లగడ్డలో శాంతి కుసుమాలు:- టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూ రి శకుంతలమ్మ తరచూ ప్యాక్షన్ గొడవల్లో రాయల సీమ ఆధిపత్య పోరులో ఉన్న ఆళ్లగడ్డలో శాంతి కుసుమాలు విరబూసేందు కు దివంగత నేత భూమా శోభ నాగిరెడ్డి తీసుకున్న అడుగులు నేడు ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి సారథ్యంలో అభివృద్ధికి నాంది పలుకుతున్నా యని నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి పేర్కొన్నారు.మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో భూమా శోభా నాగిరెడ్డి గారి 12వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కల్లూరీ శకుంతలమ్మ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం శాంతి కుసుమం ధ్యేయంగా అల్లగడ్డ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. శోభా నాగిరెడ్డి భౌతికంగా లేకపోయినా, ఆమె ఆశయాలు, స్ఫూర్తిదాయకమని కల్లూరు శకుంతలమ్మ పేర్కొన్నారు

## త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** స్థానిక ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించి న ఎమ్మెల్యే ఎంజీఆర్ ఎన్నో ఏళ్ల సమస్యకు ముగింపు -- అచ్యుతాపురం వీధిలో బోరు ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని అచ్యుతాపురం వీధికి చెందిన స్థానికులు తమకు ఎన్నో ఏళ్లుగా త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావుని కలిసి వినతిపత్రం సమర్పించారు. విషయాన్ని సానుకూలంగా స్వీకరించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్యదర్శిని పిలిపించి ఆ ప్రాంత పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం శాశ్వత పరిష్కారం దిశగా బోరును తవ్వించి, మోటర్ ఏర్పాటు చేసి, కొళాయిలు ఏర్పాటు చేయించారు.ఈరోజు ఆ బోరు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. దీంతో ఎన్నో ఏళు ్లగా ఎదురుచూస్తున్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దువ్వూరులో...పెట్రోల్,డీజిల్ కష్టాలు,బంకుల వద్ద బారులు






**దువ్వూరు,ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి )** పశ్చిమాసియా యుద్ధంతో వైపు గ్యాస్ కష్టాలు వెంటాడుతున్న నేపథ్యంలో దువ్వూరు ప్రజలకు పెట్రోల్, డీజిల్ కొరత వేధిస్తోంది. రెండు రోజులుగా ఒక్కొక్కటి పెట్రోల్ బంకు మూత పడుతుండటం తో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. బంకుల ఎదుట నోస్టాక్ బోర్డులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా దాదాపు వరకు కొన్ని బంకులు మూతపడడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండల పరిధిలోని పుల్లారెడ్డి పేటలో ఉన్న శు క్రవారం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్ద వాహనా దారులు పెట్రోల్, డీజిల్ కోసం బారులు తీరారు.పెట్రోల్ బంకు వద్ద గంటల తరబడి క్యూలో నిలవాల్సి వస్తోంది. రెండు, మూడు రోజుల్లో అవసరం మేరకు పెట్రోల్, డీజిల్ సరఫరా జరగకపోతే ఉన్న పెట్రోల్ బంకులు మూత పడే అవకాశం ఉంది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆయిల్ కంపెనీలతో మాట్లాడాల్సి వుంది, లేదంటే ప్రజలు మరింతగా ఇబ్బంది పడాల్సి వస్తుంది.

# అన్నవరం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా భగవత్ కుమారి ప్రమాణ స్వీకారం





హాజరైన ఎటపాక టీడీపీ నాయకులు

ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు

**ఎటపాక, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలానికి చెందిన మాజీ జెడ్పీటీసీ గోడేటి రవికుమార్ సతీమణి గోడేటి భగవత్ కుమారి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు. భగవత్ కుమారి ప్రమాణ స్వీకారోత్సవానికి ఎటపాక మండలం నుండి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ముమ్వా శ్రీనివాస్, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ.. నిబద్ధత కలిగిన కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందని, భగవత్ కుమారి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సూర్యనారాయణ చౌదరి, మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు, పెనుబల్లి సాయిబాబు, ఐటీడీపీ చాంపియన్ బాచినేని శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. నూతన సభ్యురాలికి ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వచనాలు పలికారు. అనంతరం ఎటపాక నాయకులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆదివాసి రేలా ఉత్సవాలు జయప్రదం చేయండి

**ఆదివాసీ సాంప్రదాయాలు ఉట్టిపడేలా కార్యక్రమాలు!..**

**ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షు కార్యదర్శిలు కారం సుందరయ్య!..**

**పూనెం ప్రదీప్ కుమార్!..**




**వి.ఆర్.పురం,ఏప్రిల్(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఆదివాసీ రేలాఉత్సవాలు జయప్రదం చేయాలని, మండల అధ్యక్షులు కారం సుందరయ్య, మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్, పిలుపు నిచ్చారు.శుక్రవారం ఆదివాసి గిరిజనసంఘం మండల కమిటీముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది ఈసందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ,వచ్చేనెల మే 24 25 26 తేదీన రంపచోడవరం కేంద్రంలో భారీఎత్తున జరగబోయే ఆదివాసి రేలాఉత్సవాలు,ఆదివాసి ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈఉత్సవాల్లో ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు ఆచారాలు నేటి సమాజానికి కనబడేవిధంగా కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు.మే 24న మొదటిరోజు భారీప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తూ సభ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈసభకి ఆదివాసిప్రజానీకం అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రంపచోడవరం కేంద్రంగా ఆదివాసి అమరవీరులు,కారం తమన్న దొర, కొమరం భీమ్ బిర్సా ముండా, విగ్రహాలుఏర్పాటు చేయాలని అలాగే గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో సోయం చిన్న బాబు,ఆసు లక్ష్మయ్య,సోడే మల్లయ్య,కారం చిన్నక్క,సోడే రమాదేవి,వెట్టి లక్ష్మి,నారకొండ కన్నయ్య,ముల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ దినోత్సవం కార్యక్రమంలో పాల్గున్న ఎమ్మెల్యేఎంజీఆర్




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ గ్రామ స్వరాజ్యమే లక్ష్యం: పంచాయతీరాజ్ దినోత్సవంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పిలుపు.ప్రతీ ఒక్కరూఅభివృద్ధిలో భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే ఎంజీఆర్ జాతీయపంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మహాత్మా గాంధీ, డా" బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.." మహాత్మా గాంధీ కన్న కలల సాకారం దిశగా, గ్రామ స్వరాజ్య స్థాపనలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోంది. పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మిన ప్రభుత్వం మనది. ప్రతి పంచాయతీ ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దబడాలి.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, విద్య మరియు వైద్య రంగాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలి. నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టాలి. గ్రామ సభల్లో ప్రజల భాగస్వా మ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది," అని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గారు ఉత్తమ సేవలు అందించిన పంచాయతీ సిబ్బందిని అభినందించి మెమంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇచ్చే స్థలాలను అడ్డుకోవద్దు. సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు



**బనగానపల్లె ఎప్రిల్ = 24 ప్రజాజ్యోతి రిపోర్టర్ భాస్కర్** బనగానపల్లె సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ. గత ప్రభుత్వం జగనన్న కాలనిల పేరుతో నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని పిలుపును ఇచ్చింది కానీ బనగానపల్లె పట్టణం లో ఏ కారణాలతో ఇవ్వలేక పోయింది ఇప్పుడు కూటమి ప్రభుత్వం పల్లెల్లో 3.సెంట్లు పట్టణాల్లో 2సెంట్లు స్థలం ఇచ్చి 4.లక్షల రూపాయలు నిర్మాణానికి ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా హామీ ఇచ్చారు గౌరవ మంత్రి వర్యులు కూడా ఏది ఏమైనా పేదవాడి సొంత ఇంటి కల తీరుస్తానని మాట ఇచ్చారు రెండు సంవత్సరాల పూర్తవుతుంది ఎన్నో ఏళ్ల నుంచి సిపిఐ పోరాటం చేస్తా ఉంది నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం కానీ ఇప్పుడు పేదవారి కి ఇట్టి స్థలాలు ఇచ్చే సమయంలో మరి కోర్టుకు వెళ్లడం దీని అడ్డుకట్ట వేయడం మంచిది కాదని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు పల్లెల్లో పనులు లేక పస్తులతో చావలేక జా నడు పొట్ట నింపుకోవడానికి పట్టణానికి వచ్చి ఇక్కడే స్థిరపడి చిన్న దుకాణశీ పెట్టుకోను బజ్జీల బండి పెట్టుకోను ఒక పండ్ల బండి పెట్టుకోను తమ జీవనం కొనసాగించవచ్చని ఎన్నో ఏళ్ల నుండి బనగాని పల్లె పట్టణంలో నమ్ముకుని బతుకుతున్న నిరుపేదలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు నిలవచ్చేసరికి అద్దెలు కట్టలేక కుమిలిపోతున్నారు కావున పేద ప్రజలకు న్యాయం జరిగే సమయంలో దానికి అడ్డకట్ట వేయొద్దని పేద ప్రజలకు గూడు నిర్మించే వరకు పోరాటం చేస్తామని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేసి అయినా సరే ప్రజలకు అండగా ఉంటామని వాళ్లకి ఇంటి స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మించేంతవరకు పోరాడుతామని పేద ప్రజలకు మంచి జరిగే సమయంలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని వారన్నారు ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య ప్యాపిలి మండల కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు

## కోగంటి సత్యం సమాజ సేవలో ఒకవైపు...బిజెపి ఆగ్ర నేతలతో కలయికలు మరొకవైపు..!!



**జి.కొండూరు :( ఏప్రిల్ 24,ప్రజా జ్యోతి బ్యూరో భట్టి ప్రోలు నాగేశ్వరరావు):** బడుగు బలహీనవర్గాల పెన్నిధి...కార్మిక శ్రామిక వర్గాల సన్నిధి.... ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతా వాది ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ (సత్యం) సమాజ అభివృద్ధికి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో పందెంలో రేసు గుర్రంలా పరిగెడుతున్నారని చెప్పడంలో అతియో శక్తి కాదు.ఇప్పటికే కృష్ణ... ఎన్టీఆర్ జిల్లాల్లో అనేక ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించి అన్ని వర్గాల ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారని చెప్పవచ్చు. ఒకవైపు ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తూనే...మరొకవైపు భారతీయ జనతా పార్టీ అగ్రనేతలతో కలుస్తూ బిజెపి అగ్రనేతల మనస్సులను సేవా కార్యక్రమాలతో ఆ కొట్టుకొనుచునున్నారు. ఈ మధ్యనే కోగంటి సత్యం పార్లమెంటు సభ్యులు దిలీప్ రే రాజ్యసభ ప్రమాణ స్వీకారానికి ఢిల్లీ వెళ్లి రావడం ఈ సందర్భంగా ఆయన ఒరిస్సా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మన్మోహన్ కుమార్ ఇంటికెళ్లి ఆయనతో ఏపీ రాజకీయాల గురించి ముట్టటించడం జరిగింది. అలాగే బుధవారం కేంద్ర మంత్రి గట్కారిని కలిసి ముచ్చటించడం ఇలా కేంద్ర అగ్రనేతలతో కలుస్తుండడం.. త్వరలో కోగంటి సత్యం భారతీయ జనతార్టీలోకి వెళ్లుతున్నట్లు తన అభిమానులు ప్రచారం చేస్తుండడంతో త్వరలో ఎన్టీఆర్ జిల్లాలో బిజెపి పార్టీ బలం పుంజుకుంటుందని అభిప్రాయ పడుతుండటం విశేషం...!!

## మెలియాపుట్టి: ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి.



**మెలియాపుట్టి (ప్రతినిది ) ప్రజా జ్యోతి ఏప్రిల్ 24** మెలియాపుట్టి మండల పరిధిలో గురువారం పద్ద గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ గా తహసీల్దార్ బి. పాపారావు బాధ్యతలు స్వీకరించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని కార్యదర్శికి ఆదేశించారు. అంతేకాదు ప్రజల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తహసీల్దార్ బి. పాపారావు అన్నారు

## శంకరానంద ఆశ్రమంలో స్వామీజిలచేత ఉపన్యాసం



**ఆళ్లగడ్డ ఎప్లిల్ = 24 ప్రజాజ్యోతి** ఆళ్లగడ్డ శంకరానంద ఆశ్రమంలో( గంగమ్మ వీధిలో)22వ తేదీ బుధవారం ఉదయం నుండి స్వామీజీల చేత ఉపన్యాసం జరుగుచున్నది వచ్చిన భక్తులందరికీ మధ్యాహ్నం భోజనం కలదు సాయంకాలం నాలుగు గంటల నుండి ఉపన్యాసం కలదు రాత్రి కూడా అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు ఈరోజు శుక్రవారం 3వ రోజు 27వ తేదీ సోమవారం వరకు ఉపన్యాసాలు కలవు ఆళ్లగడ్డ పట్టణ ప్రాంత ప్రజలకు అందరికీ ఇదే మా యొక్క ఆహ్వానము జైశ్రీరామ్

# ప్రజలు లేని గ్రామసభ అధికారులతో తూతూ మంత్రంగా సభ నిర్వహణ





**ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 24 "** శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహించిన గ్రామ సభకు అధికారులతోనే తూతూ మంత్రంగా నిర్వహించారు. ప్రజల నామ మాత్రం కూడా హాజరు కాలేదు. దీనిపై ప్రజలను విమర్శలు వచ్చాయి. శుక్రవారం పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సమావేశం ఏర్పాటు చేశారు. చెన్నూరు మేజర్ పంచాయతీ ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సమావేశం నిర్వహించడంతో ప్రజలు తక్కువ మంది హాజరయ్యారు. 30 జనాభా గల గ్రామపంచాయతీలో పట్టుమని పదిమంది కూడా హాజరు కావడంతో విమర్శలకు తావిస్తోంది. హాజరైన కొద్దిమంది అధికారుల తీరుపై మండిపడ్డారు. గ్రామ సభ జరుగుతున్నట్లు సమాచారం ఇవ్వకపోవడంపై అధికారుల పై విమర్శలు గుర్తించారు. ప్రజా సమస్యల కోసం ప్రభుత్వము గ్రామసభ నిర్వహిస్తుంటే, అధికారులు అందుకు భిన్నంగా తమ సిబ్బందిని కూర్చోపెట్టి గ్రామ సభలు నిర్వహించడం ఎంతవరకు సబబు అని అన్నారు. అలాగైతే గ్రామంలోని సమస్యలు ఎలా పరిష్కారమైతదని సభ దృష్టికి తెచ్చారు. గ్రామ సభకు పంచాయతీరాజ్ ప్రత్యేక అధికారి, డి ఎల్ పి ఓ విజయభాస్కర్,, ఎంపీపీ చీర సురేష్ యాదవ్, డిప్యూటీ ఎంపీడీవో రామచంద్ర రెడ్డి, టిడిపి నేదు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, ఏపీఎమ్స్ శైలజ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాకలెక్టర్ ఆమోదార్థం!.. బాలల హక్కుల పరిరక్షణ!..

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు!..






**వి.ఆర్.పురం,ఏప్రిల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి)**జిల్లాకలెక్టర్ ఆమోదంతో రంపచోడవరంలో, బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యుల సమక్షంలో సమీక్షాసమావేశం నిర్వహించామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల,రక్షణ కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు,స్పష్టంచేశారు. శుక్రవారం,ఈ సందర్భంగాఇచ్చిన సూచనల అమలుకు సంబంధించి తదుపరి చర్యలు నిమిత్తం ముఖ్యమైన సూచనలు చేశామని తెలిపారు. అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి. సమావేశంలో హాస్టళ్లు "మరియు" పాఠశాలల్లోచదువుతున్న పిల్లల సమస్యలను తెలుసుకొని, వాటికి సకాలంలో పరిష్కారం చూపుటకు అవసరమైన పలుసూచనలు చేయడం జరిగిందని వివరించారు.

1:-సమావేశంలోముఖ్యంగా ప్రతి హాస్టల్ మరియు పాఠశాలలో సజెషన్ బాక్సులు ఏర్పాటు చేయాలని,వాటిని నెలవారీగా సంబంధిత అధికారుల సమక్షంలో తెరిచి,పిల్లలు తెలియజేసిన సమస్యలు/సూచనలను పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్. సి.పి.సి.ఆర్,మార్గదర్శకాల ప్రకారం పిల్లలకుతమ సమస్యలను స్వేచ్ఛగాతెలియజేసే అవకాశం కల్పించడానికి ఉపయోగకరమైన చర్యగా భావించామన్నారు.

2: అన్ని ప్రభుత్వ శాఖల సమావేశాల అజెండాలలో "పిల్లల హక్కులు/బాలల సమస్యలు" అనే అంశాన్ని తప్పనిసరిగా చేర్చి, దానిపై సమీక్ష నిర్వహించాలని కమీషన్ సూచించించామని,దీని ద్వారావిద్య,ఐ.సి.డి.ఎస్,మహిళా శిశుసంక్షేమం,మరియు ఇతర సంబంధిత శాఖలమధ్య సమన్వయం మెరుగుపడి,బాలల హక్కుల పరిరక్షణకు సమగ్ర చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

1:జిల్లాలోని అన్ని ప్రభుత్వ/సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలల్లో సజెషన్ బాక్సులు ఏర్పాటు చేయుట జరిగిందని సూచించారు.

2:- ప్రతినెలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు మరియు మండల/శాఖాధికారుల సమక్షంలో సజెషన్ బాక్సులను తెరిచి,అందిన సూచనలు/ఫిర్యాదులను నమోదు చేయుట జరుగుతుందని తెలిపారు.

3:- పిల్లలసమస్యలపై తీసుకున్న చర్యల వివరాలను సంబంధిత శాఖాధికారులు నెలవారీగా సమర్పించుట జరుగుతుంద సూచించారు.

4:- అన్నిప్రభుత్వ శాఖలసమీక్షా సమావేశాల అజెండాలలో "పిల్లల హక్కులు/బాలల సమస్యలు" అంశాన్ని చేర్చిచర్చించుట ముఖ్యఅంశంగా భావిస్తున్నామన్నారు.

5:-విద్య,ఐ.సి.డి.ఎస్,మహిళా శిశుసంక్షేమశాఖలు మరియు ఇతర సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో బాలల హాలకులు రక్షించుటకు కృషిచేస్తుందని చెప్పారు. పైసూచనలను పరిశీలించితగు ఉత్తర్వులు మరియు ఆమోదార్థం సమర్పించడమైనది. తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు హాజరయ్యారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి వెన్నెముక

## గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



**ఎటపాక, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** గ్రామ సమస్యల పరిష్కారానికి, మహిళా సాధికారతకు మరియు ప్రజాస్వామ్య పరిపాలనకు పంచాయతీరాజ్ వ్యవస్థే వెన్నెముక అని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటరామి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1993 ఏప్రిల్ 24న 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ చట్టం అమలులోకి వచ్చిన చారిత్రాత్మక రోజును మనం స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. "మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే ప్రతి ఒక్కరూ పంచాయతీరాజ్ వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలి. ఈ చట్టం ద్వారానే సామాన్యులకు పరిపాలన చేరువవుతుంది." అని ఆయన పేర్కొన్నారు. చారిత్రక నేపథ్యంపై అవగాహన పంచాయతీరాజ్ వ్యవస్థ పితామహుడు బల్వంతరాయ్ మెహతా కృషిని ఆయన కొనియాడారు. 1950వ దశకంలో ఆధునిక భారతదేశంలో పంచాయతీ వ్యవస్థ పునరుద్ధరణ కోసం మెహతా కమిటీ వేసిన పునాదులే నేటి అభివృద్ధికి మార్గమని తెలిపారు. అలాగే, 2010 ఏప్రిల్ 24న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ మొదటిసారిగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ప్రకటించిన తీరును ఆయన గుర్తు చేశారు. ప్రజల సమస్యల స్వీకరణ అనంతరం గ్రామసభలో పాల్గొన్న స్థానిక ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులను ఎంపీటీసీ మరియు అధికారులు స్వీకరించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సుబ్బయ్య, వీఆర్వో దేవయ్య, పంచాయతీ గుమస్తా కొండపల్లి నాగేశ్వరరావు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## భగవాన్ సత్యసాయిబాబా వారి 15వ ఆరాధనోత్సవ సందర్భంగా జామ మొక్కల పంపిణీ.



**కొత్త చెరువు:ప్రజా జ్యోతి న్యూస్: ఏప్రిల్ 24: బ్యూరో అంజి:** ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో అటవీ అధికారుల సహకారంతో బాబా వారి 15వ ఆరాధనోత్సవాన్ని పురస్కరించుకొని 15 వేల పండ్ల మొక్కల పంపిణీ కి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఈరోజు జామ మొక్కలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ యామిని శృతి నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు బాలాజీ ఉపాధ్యక్షులు పవన్ రామాంజి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులకు పెద్ద ఎత్తున మొక్కల పంపిణీ చేసి భగవాన్ బాబా వారి జ్ఞాపకార్థం వీటిని జాగ్రత్తగా పెంచాలని తెలియజేశారు దేశంలోని రెండవ కరువు జిల్లా అయినటువంటి ఈ ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు బాబా భక్తులందరూ విరివిగా చేపట్టాలని భాస్కర్ నాయుడు తెలియజేశారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్ :**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ కార్యక్రమం ఉద్దేశ్యమని ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొండా ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు పరిష్కారం కల్పించాలన్నారు. ప్రతీ ఒక్క అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు , గంటా కృష్ణ మోహన్, మాల్యాద్రి, బాబీ, దేవర సత్యనారాయణ, జైపాల్, ఇప్పిలి మోహన్, జాన్ వాలి, దాసరి కనకరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్ కు ఎంపికైన తానేం స్కూల్ విద్యార్థులు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఏపీ మోడల్ స్కూల్ పొందూరు పరీక్షలో తానేం స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పొందూరు మండలం తానేం ప్రాథమికోన్నత పాఠశాల నుండి జె బెనిష్ , ఎం శ్యావ్య , ఎం జోషిత ,సి. హెచ్ హర్షవర్ధన్ రెడ్డి ఎంపికయ్యారని ప్రధాన ఉపాద్యాయులు బెండి శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాద్యాయులు పప్పల రమణ మూర్తి , బి స్వప్న , ఎం గోవింద రావు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ తో కష్టపడి చదివి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆలూరు - కర్నూలు మధ్య బస్సు సర్వీసులను పెంచాలి

### కర్నూలు జిల్లా వాల్మీకి యువసేన ప్రధాన కార్యదర్శి దొడ్డి రంగస్వామి డిమాండ్



హొళగుంద ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి న్యూస్ ఆలూరు నియోజకవర్గం నుండి జిల్లా కేంద్రమైన కర్నూలుకు వెళ్లే ప్రయాణికుల రవాణా కష్టాలను తీర్చడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని కర్నూలు జిల్లా వాల్మీకి యువసేన ప్రధాన కార్యదర్శి దొడ్డి రంగస్వామి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆలూరు నుంచి కర్నూలుకు వెళ్లే ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దొడ్డి రంగస్వామి మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ఈ మార్గంలో బస్సుల కొరత తీవ్రంగా వేధిస్తోందని, గంటల తరబడి వేచి చూసినా బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం వేళల్లో కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు బస్సుల్లో కనీసం నిలబడడానికి కూడా చోటు లేక ఫుట్‌బోర్డు ప్రయాణాలు చేస్తూ ప్రాణాలకు ముప్పు తెచ్చుకుంటున్నారని హెచ్చరించారు. రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి, రద్దీ సమయాల్లో అదనపు సర్వీసులను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని దొడ్డి రంగస్వామి స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి ఆలూరు వాసుల రవాణా కష్టాలను శాశ్వతంగా పరిష్కరించాలని ఆయన కోరారు.

# గ్రామ స్వరాజ్యమే లక్ష్యం





- పంచాయతీ రాజ్ వ్యవస్థ గ్రామీణాభివృద్ధికి పునాది
- పంచాయతీ రాజ్ ను బలోపేతం చేయాలి
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు

**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** పంచాయతీల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి అని ,గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు,స్థానిక సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. పంచాయతీ రాజ్ దినోత్సవం పురస్కరించుకుని రణస్థలం పంచాయతీ లో పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భానోజీ నాయుడు మాట్లాడుతూ పంచాయతీరాజ్ పితామహులు స్వర్గీయ బల్వశీత్ రాయ్ మెహతా 1992లో 73వ రాజ్యాంగ సవరణ చేసి పంచాయతీరాజ్ వ్యవస్థను రూపొందించారని అన్నారు.ఆనాడు జాతిపిత మహాత్మా గాంధీ పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అన్న నినాదాన్ని నిజం చేయాలనే ఉద్దేశంతో పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్మించడం జరిగినదన్నారు. అప్పటినుంచి దేశంలో గల అన్ని పంచాయితీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామీణ అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్త గ్రామీణ అభివృద్ధికి పునాది అని ,గ్రామాల అభివృధి లో పంచాయతీ రాజ్ వ్యవస్థ అత్యంత కీలకమని తెలిపారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీ రాజ్ వ్యవస్థ లో వినూత్న సంస్కరణలు చోటుచేసుకున్నాయన్నారు. కూటమి ప్రభుత్వ నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని పంచాయతీలు అభివృద్ధి పథంలో కొనసాగుతున్నాయన్నారు.గ్రామాలను ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మురళీ , ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేటలో నీటితొట్టిలో జలకళ





మొద్దులగూడెంలో లేలవెల జనసేనపార్టీ అధ్యక్షు కార్యదర్శిలు ములకాల సాయికృష్ణ!..బాగుల అంజన్ రావు!..

**వి.ఆర్.పురం,ఏప్రిల్24(ప్రజాజ్యోతి ప్రతినిధి)**రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మూగజీవాల కోసం నీటితోట్లు నిర్మించాలనే నిర్ణయం అద్భుతమైన కార్యక్రమంమని ,నీరుగార్చాలని చూస్తేఏలాని జనసేనపార్టీ అధ్యక్షుకార్యదర్శిలు ములకాల సాయికృష్ణ,బాగుల అంజన్ రావు,ప్రశ్నించారు.శుక్రవారం మండలంలోని మొద్దులగూడెం, రాజుపేట, మూగ జీవాల నీటితోట్లను పరిశీలించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆలోచన మేరకు వేసవిలో పశువుల అవసరాల దృష్ట్యా ఏర్పాటుచేస్తే అధికారులు నిర్లక్ష్యం చేయడం తగునాని ప్రశ్నించారు.ఈవిషయంపై సంబంధిత అధికారులతోమాట్లాడి నీటితోట్లలో మూగజీవాల కోసం త్రాగునీరుఏర్పాటుచేసేందుకు కృషిచేస్తామని వివరించారు.మారుమూల గ్రామాల్లో మూగజీవాలకు త్రాగేందుకునీరులేక,నీటితోట్లు వెలవెల పోతున్నాయని వాపోయారు. ప్రభుత్వంతీసుకున్న నిర్ణయాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తేఏలాని?ప్రశ్నించారు.రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నీటితోట్లను ఏర్పాటు చేశారని తెలిపారు.పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం నిధులతో,(ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్)నిధులతో నిర్మాణాలు జరిగాయన్నారు.వందల సంఖ్యలో పశువులు దాహార్తిని తీర్చుకొనేందుకు ఉపయోగ పడుతున్నాయని,మంచి కార్యక్రమానికి అధికారులు మద్దతు ఇవ్వాలని సూచించారు. మండలంలోఉన్న అన్నీ నీటితోట్లను పూర్తి స్థాయిలో త్రాగునీరు నింపాలని,ప్రభుత్వ అధికారులు,నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు మాచర్ల వేణు బాబు,ముంజపు సాయిరామ్, పెదపేట్ల పవన్ కళ్యాణ్, కొత్తూరి శేషు,మండా చందు,తెలుగుదేశం పార్టీ నాయకులు రేవు సింహాచలం,తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశం గర్వపడేలా ఉండాలి





గుర్రంపేట యువత ఆటలో ముందుడాలి ఆదర్శంగా నిలవాలి ఉయిక సోమరాజు

**వి.ఆర్.పురం,ఏప్రిల్24(ప్రజాజ్యోతి ప్రతినిధి)**తనసొం తఊరు గుర్రంపేట గ్రామయువతకి ఆటల్లో,మంచి ప్రవర్తనలో,మంచి అలవాట్లులో,ముందుండాలని ఉయిక సోమరాజు,విజ్ఞప్తి చేశారు.శుక్రవారం,ఆయన తన సొంత గ్రామంలోఉన్న యువతక ు,వాలీబాల్, క్రికెట్ కిట్లు,అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,మద్యం,మత్తుపానియాలకు,ధూరంగా ఉండాలని సూచించారు. సేదు వ్యసనాలకు అలవాటు పడవద్దని, మీ భవిష్యత్తు,మీ చేతుల్లోనే ఉందని సూచించారు. మనిషిజీవితం చాలా విలువైనది. మీకొరకు తల్లిదండ్రులు ఎన్నో అసలుపెట్టుకొని ఉన్నారని వారి కలలు నిజంచేయండిని యువతకు విజ్ఞప్తి చేసారు.యువత చదువుతో పాటుఆటలో కూడా ముందుండాలని,అన్నారు. మన గ్రామీణ గ్రామయ ువతకు ఆట వస్తువులు అందజేశారు. సీనియర్ టీంకి ఒక నెటు,రెండు వాలీబాల స్,జూనియర్ టీంకి ఒక నెట్,రెండువాలీబాల్స్, ఒక క్రికెట్ కిట్టుఇచ్చి తనసంతోషాన్ని గ్రామ యువతతోపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పిసా కమిటీ. ఉపాధ్యక్షులు ఉయిక చిన్నబ్బి ,గ్రామ పెద్దలు కారం రాజారావు,గొర్రె ముత్యాలరావు చిలకం శంకర్,ఉయిక రత్తయ్య, ఉయిక వెంకటేష్,పులి భీమరాజు, కారం నాగేశ్వరావ ు,మొట్టుమ్ మల్లయ్య,గుర్రంపేట యువత మొట్టుమ్ సతీష్,ఉయిక శివ, మొట్టుమ్ సుబ్బారావు,ఉయిక పండు,సోడి జయవర్ధన్,కారం రాజు, ప్రభాస్,అనిల్ తదితరులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## సమ్మతగెరి గ్రామంలో రీ-సర్వే గ్రామసభ




**హోళగుంద, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి న్యూస్ -** మండల పరిధిలోని సమ్మతగెరి గ్రామంలో రీ–సర్వే ప్రక్రియకు సంబంధించి శుక్రవారం రెవెన్యూ అధికారులు గ్రావ ంసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీ–సర్వే డిటి ముకుందరావు, విలేజ్ సర్వేయర్ సునీల్ హాజరై గ్రామ ప్రజలకు రీ–సర్వే ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రీ సర్వే డిటి ముకుందరావు మాట్లాడుతూ, రీ–సర్వే అనేది రైతులకు ఎంతో ఉపయోగకరమైన ప్రక్రియ అని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూముల హద్దులు, సర్వే నంబర్లు, ఖాతాలు, విస్తీర్ణం వంటి వివరాలను ఖచ్చితంగా సరిచూసుకోవాలని సూచించారు. రికార్డుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సరిచేసుకోవడం ద్వారా భవిష్యత్తులో సమస్యలు రాకుండా చూసుకోవచ్చని అన్నారు. విలేజ్ సర్వేయర్ సునీల్ మాట్లాడుతూ రైతులకు రీ–సర్వే విధానం, కొలతలు ఎలా తీసుకుంటారు, వివరాలు ఎలా నమోదు చేస్తారు అనే అంశాలను వివరిస్తూ స్పష్టత ఇచ్చారు.అదేవిధంగా వీఆర్వో నాగరాజు మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరూ గ్రామసభలకు హాజరై తమ హద్దులను స్పష్టంగా తెలుసుకోవాలని, ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ గ్రామసభలో వీఆర్ఏలు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు జవాబుదారీగా

**పనిచేయశీడి అధికారులకు ఎంజీఆర్ ఆదేశం.**



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్.పాతపట్నం నియోజకవర్గంలో గల ఐదు మండలాల అధికారులతో సమీక్ష సమావేశం మరియు వినతుల స్వీకరణ నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రజలకు జవాబుదారీగా పని చేయండి అధికారులకు ఎమ్మెల్యే ఎంజీఆర్ ఆదేశం సమస్యల పరిష్కారమే లక్ష్యం.. అధికారులతో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు త్రాగునీటి సమస్యలు, విద్యుత్,రహదారులు, మరియు మౌలిక సదుపాయాలు విషయాలపై సుదీర్ఘ చర్చ. పాతపట్నం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల అధికారులతో కీలక సమీక్షా సమావేశం మరియు వినతి పత్రాల స్వీకరణ నిర్వహించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు,పెండింగ్ లో ఉన్న సమస్యలు మరియు భవిష్యత్ ప్రణాళికలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి. పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధిలో ఐదు మండలాల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలి. ముఖ్యంగా తాగునీరు, రహదారులు, మరియు విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాల విషయంలో ఎక్కడా అలసత్వం వహించకూడదు.గ్రామ స్థాయి నుంచి వస్తున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి. ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లడమే మన లక్ష్యం. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నేను స్వయంగా పర్యవేక్షిస్తాను అన్నారు .ఈ సమావేశంలో ఐదు మండలాల అధికారులుతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఉచిత పాలిసెట్ కోచింగ్ సెంటర్




**గుంతకల్లు ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** పట్టణంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీ సాయి మహిళా డిగ్రీ కళాశాలలో గత 24 రోజులు నిర్వహించిన "ఉచిత పాలిసెట్ కోచింగ్ సెంటర్"శుక్రవారం విజయవం తంగా ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా ఈ శిక్షణా కేంద్రానికి సేవలు అందించిన టువంటి అధ్యాపకులకు శ్రీ సాయి ఉమెన్స్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ప్రభాకర్ మరియు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్రబాబు. అధ్యాపకులు తిమ్మప్ప, శేష ఫణి రాజు, మల్లికార్జున, మధుసూదన, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు వంశీ,షీల్డ్ అందజేసి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకు ని, ఎటువంటి ఫీజు లేకుండా తమ కళాశాల భవనాన్ని అందించిన శ్రీ సాయి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ప్రభాకర్ కి మా హృదయ పూర్వక ధన్యవాదాలు. అలాగే, తమ విలువైన సమ యాన్ని కేటాయించి ఉచితంగా బోధించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞత లు తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని 24 రోజుల పాటు క్రమశిక్షణ తో విజయవంతంగా నడి పించి న డివైఎఫ్ఐ గుంతకల్ పట్టణ కమిటీని అభినందిం చారు. అదేవిధంగా ఈ కోచింగ్ సెంటర్ కూడా విద్యార్థులకు చాలా ఉపయో గకరంగా ఉందని రాబోవు రోజుల్లో కూడా ఇటువంటి కోచింగ్ సెంటర్లను నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు చంద్ర, రంగ తదితరులు పాల్గొన్నారు.

# 19వ వార్డులోని ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలి





**సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు**

**రాయచోటి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో 19వ వార్డులో మహబూబ్ బాషా, గవర్నర్, విధులలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని, శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు, అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్ధిగాల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణంలో అనేక వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ఇప్పటికే మురుగు నీరు వీధుల్లోనే నిలిచిపోవడం వల్ల దోమలు పెరిగి, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త సేకరణలో నిర్లక్ష్యం కారణంగా పరిశుభ్రత దెబ్బతింటుందని విమర్శించారు.అలాగే వీధి దీపాలు సరిగా లేక రాత్రి వేళల్లో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. పేదవారికి నివాస స్థలాలు కేటాయింపులో జాప్యం జరుగుతోందని, దీనిపై అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. ఇప్పటికైనా అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్న ప్రజలకు మున్సిపల్ అధికారులు స్పందించి సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మాణం, తాగునీటి సరఫరా, చెత్త నిర్వహణ, వీధి దీపాల మరమ్మతులు వంటి సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి జగన్ బాబు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యు బత్తల వెంకటరమణ, పి ఆంజనేయులు, ఈ వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిద్దాం





**ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వర్రి సురేష్ కుమార్**

**రాయచోటి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వర్రి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ 26 –28 వరకు తిరుపతి లో జరగనున్న ఏఐటీయూసీ రాష్ట్ర 18వ మహాసభలను విజయవంతం చేద్దాంమహసభలను తిరుపతిలో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాయచోటి పట్టణంలో ముఖ్య నాయకులకు సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలక ప్రభుత్వాలు కార్మికుల హక్కుల హరిస్తున్నారని హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిద్దామని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వర్రి సురేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నేలపాటి శ్రీనివాసులు తెలిపారు.ఏప్రిల్ 26 –28 వరకు తిరుపతి లో జరగనున్న ఏఐటీయూసీ రాష్ట్ర 18వ మహాసభలను లో తిరుపతి నగరంలో జరుగును కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం అత్యంత అన్యాయమని, రద్దు చేసిన చట్టాలను అమలు చేయాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు . పెండింగ్లో ఉన్న భవణ నిర్మాణ కార్మికుల క్లైములు పరిష్కారం చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.ఆటో హమాలీ వర్కర్స్ కు ఈయస్ఐ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగల శ్రీనివాసులు ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటరమణ, వెంకటేష్, కేశవరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి


**మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నిరసన**



**మదనపల్లి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** మదనపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలల పది రోజులు పని చేసిన దినాలకు తక్షణమే జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకుడు మస్తాన్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దేవా డిమాండ్ చేశారు.డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ డిఈ కి వినతి పత్రం అందజేసి, అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 నవంబర్ నెల నుంచి 2026 ఫిబ్రవరి వరకు మున్సిపాలిటీలో డైలీ వేజెస్ పద్ధతిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కుటుంబ పోషణ, పిల్లల చదువులు, మహిళా గ్రూపులు ఇంటి అద్దెలు చెల్లించలేక,నిత్యావసరాలు కూడా నిర్వహించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు.ప్రతిరోజూ పట్టణ పారిశుద్ధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గం అన్నారు.పారిశుద్య వర్కర్స్ ను అధికారులు చిన్న చూపు చూడటం మంచి పద్ధతి కాదన్నారు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల పది రోజులకు వేతనాలను తక్షణమే విడుదల చేసి చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు ఇకపై ప్రతి నెల వేతనాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. వేతనాలు చెల్లించడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బుధవారం వారం నుంచి రోజు వారి నిరసనలకు పూనుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరమల, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇంద్రాణి, జానకి,రాధా, డైలీ వేజెస్ వర్కర్స్శంకరమ్మ, అన్న పూర్ణ, చంద్రమ్మ ,సుగుణ, వసంత,వనజమ్మ , చినపాప తదితరులు పాల్గొన్నారు

# మొబైల్ షాప్ నందు మొబైల్ పేలుడు ఘటన

**అప్రమత్తతతో తప్పిన ప్రమాదం**



**ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం వద్దిరాల గ్రామంలో శుక్రవారం మొబైల్ రిపేర్ షాపులో అనుకోని ఘటన చోటుచేసుకుంది. మొబైల్ షాప్ యజమాని సాయి నిర్వహిస్తున్న మొబైల్ రిపేర్ షాపుకు సోలార్ పనులు చేసే ఓ హిందీ వ్యక్తి తన మొబైల్‌ను రిపేర్ కోసం ఇచ్చినట్లు తెలిసింది. మొబైల్ బ్యాటరీ చార్జింగ్‌లో పెట్టిన సమయంలో, అధిక వేడి మరియు ప్రస్తుతం ఉన్న ఎండల తీవ్రత కారణంగా మొబైల్ ఒక్కసారిగా వేడెక్కి మంటలు చెలరేగినట్లు షాపు యజమాని సాయి తెలిపారు. వెంటనే అప్రమత్తమైన ఆయన మొబైల్‌ను బయటకు విసిరివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అనంతరం మొబైల్ పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. చిన్న పిల్లలు మొబైల్‌ను ఎక్కువసేపు చార్జింగ్‌లో పెట్టుకుని ఉపయోగించ కూడదని, పెద్దల పర్యవేక్షణలోనే వినియోగించాలని సాయి సూచించారు. అలాగే అధిక వేడి సమయంలో మొబైల్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## కార్యకర్తల కు పార్టీసమావేశంలో పార్టీ భివృద్ధి.బలోపేతానికి దిశ నిర్దేశం చేసిన తెలుగుదేశం పార్టీ అరకు ఇంచార్జ్ సివేరి దోన్ను దొర.



**అనంతగిరి మండలం. 24. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం అంతగిరి మండల కేంద్రంలో శుక్రవారం నాడు అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవెరి సుబ్బారావు అధ్యక్షతన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. గ్రామ కమిటీ అధ్యక్షులు. బూత్ ఇన్చార్జీలు. మండల అనుబంధ కమిటీలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగాకార్యకర్తలు.నాయకులు తదితరులను ఉద్దేశించి ఇంచార్జ్ దొర మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నాయకులు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని. మరి కొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలనుదృష్టిలో పెట్టుకుని ముందుకెళ్లాలని ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని బూత్ స్థాయి కన్వీనర్లు క్రమశిక్షణతో పనిచేస్తే తగిన ఫలితాలు వస్తాయని పార్టీ పదవులు పొంది పార్టీ అభివృద్ధికిసహకరించకుండా నిర్లక్ష్యం చేస్తే పార్టీ ఏ విధంగా ముందుకు వెళుతుందని ప్రతి నాయకుడు. కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణపై జీఎంఎస్కేలకు సూచనలు

**ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి**





**ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల భాగంగా జీఎంఎస్కేలతో ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ స్థాయిలో చోటుచేసుకునే సమస్యలు, వివాదాలు, అనుమానాస్పద కదలికలు తదితర అంశాలపై వెంటనే సమాచారం అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడేందుకు గ్రామాల వారీగా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలతో సమన్వయం పెంచుకుని చిన్న చిన్న సమస్యలను పెద్దవిగా మారకముందే తెలియజేయాలని ఆదేశించారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

## దేవర ఉత్సవ ఏర్పాట్లపై పోలీసుల పర్యవేక్షణ

**ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి**



**ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం కారమలవారిపల్లి గ్రామంలో జరగనున్న దేవర ఉత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్సవం ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, జనసమ్మర్థ నియంత్రణ వంటి అంశాలపై స్థానిక నిర్వాహకులతో చర్చించారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశముండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు, నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

## శ్రీ సత్యసాయి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** స్థానిక శ్రీ సత్యసాయి విద్యా సంస్థలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే మరియు పాదపూజ కార్యక్రమంలో బాల వికాస్ తరగతుల ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ?బాల వికాస్ తరగతుల వల్ల కలిగే ప్రయోజనాలు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు అతిథులు మాట్లాడుతూ, ప్రతి ఆదివారం పాఠశాలలో నిర్వహించే బాల వికాస్ తరగతులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా.. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలను బాల వికాస్ ద్వారా విద్యార్థులు వంటబట్టించుకుంటున్నారు. నైతిక వికాసం: చిన్నతనం నుండే ప్రార్థనలు, శ్లోకాలు, మరియు నీతి కథల ద్వారా విద్యార్థులలో ఏకాగ్రత, క్రమశిక్షణ మరియు పెద్దల పట్ల గౌరవం పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ తరగతుల వల్ల విద్యార్థులు స్వార్థం వీడి, సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దబడుతున్నారని అతిథులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ హరి కిరణ్ గారు, ప్రసాద్ గారు మరియు హేమలత మేడమ్ గారు మాట్లాడుతూ.. "ప్రతి ఆదివారం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించి, వారికి సంస్కారవంతమైన బాల వికాస్ బోధనలు అందించడం ఈ పాఠశాల యొక్క ప్రత్యేకత. ఈ శిక్షణ వల్లే నేడు విద్యార్థులు ఇంతటి భక్తిశ్రద్ధలతో తల్లిదండ్రులకు పాదపూజ చేయగలిగారు" అని పాఠశాల ప్రిన్సిపాల్ పునగాని రమణ గారిని మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లలలో వస్తున్న సానుకూల మార్పులను చూసి సంతోషం వ్యక్తం చేశారు

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** లక్కిరెడ్డిపల్లి మండలం పాలెం గొల్లపల్లి గ్రామంలో లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం రాష్ట్ర రవాణా,యువజనఏ క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకొని వీలైనంత తొందరగా అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించేటందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు చేపట్టిందని కూటమి ప్రభుత్వంలో బడుగు మరియు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. మంత్రి సోదరులు ఇప్పటికె అనేక గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని మంత్రి సోదరులుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అనేకమంది ఆకర్షితులై తొందర్లోనే మంత్రి సోదరుల సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునేటట్టు సిద్ధంగా ఉన్నారని యనమల మదన్మోహన్ తెలిపారు. ఇప్పటికె అనేక గ్రామాలలో వేసవి దృష్ట నీటి ఎద్దడి తలెత్తకుండా త్రాగునీరు మరియు సాగునీరుకి అవసరమైనటువంటి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. యనమల మదన్ మోహన్ గారి వెంట అనంతపురం గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ కో కన్వీనర్ బోనాల ధనుంజయ యూనిట్ ఇన్చార్జిలు బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, కావలి ఆంజనేయులు, గ్రామ అధ్యక్షుడు యోగాంజుల్ఎ రెడ్డి, నాగమల్లయ్య నాయుడు, కదిరప్ప నాయుడు, బీదగాని రమణయ్య, గంగయ్య, దేవరింటి రవీంద్ర నాయుడు,, మహేష్ నాయుడు, శివమల్లీ నాయుడు, చిన్నిరి, వలస మల్లికార్జున,నాగరాజు,చింతకుంటపల్లి బాబు,పిల్లగువ్వల నాగార్జున, సహదేవ, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగిందిలి



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**కిసాన్ మోర్చారాష్ట్రకార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు.**

**తేది. 24/04/2026.**

**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్. పాతపట్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా భవిష్యత్ తరానికి యువత ప్రాధాన్యత ఎంతగానో ఉందని డ్రగ్స్ మత్తు పదార్థాల అలవాటులో యువత వారి జీవితాలను నాశనం చేసుకుంటుందనే ఉద్దేశంతో డ్రగ్స్ వద్దు బ్రోకార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లాలో శుక్రవారం డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డిఎస్పి, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి, పాతపట్నం మండల బిజెపి నాయకులు అన్నెపు. ఉమామహేశ్వరరావు, జిల్లా అధికారులు యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ రాష్ట్ర మోర్చా కార్యదర్శి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత పాత్ర కీలకమని అటువంటి యువత ముఖ్యంగా ప్రస్తుతం మత్తు పదార్థాలు డ్రగ్స్ వాడుతూ వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, వారి జీవితాలతో పాటు వారి కుటుంబ సభ్యుల జీవితాలు కూడా నాశనం అవుతు న్నాయని దీనిని నిర్మూలించడానికి రాష్ట్ర కూటమి ప్రభుత్వం యువతలో అవగాహన కల్పించడానికి కోసం విజయనగరం జిల్లా పోలీసు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం ఈ అవగాహన ర్యాలీ నిర్వహించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు విద్యార్థులు అధికారులు పాల్గొన్నారు.



# ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

**ఉమ్మడి ఏ ఎస్ ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంగల శ్రీనివాసు...**

**కూనవరం ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ది.26.04.2026 ఆదివారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలవరం జిల్లా రంపచోడవరం మండలంలోని ఐ.పోలవరం గ్రామంలో గల మామిడి తోటలో ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ( ఏ ఎల్ ఏ ఈ ఎఫ్ )రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం మరియు పోలవరం జిల్లా నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేయుటకు ఈ సమావేశాన్ని ఏర్పాటుచేయడం జరిగింది.ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 1967 లో మహారాష్ట్ర లోని నాగపూర్ కేంద్రంగా ఆదివాసీ హక్కులు,చట్టాలు పరిరక్షణ,రిజర్వేషన్ సక్రమ అమలు మరియు నకిలీ/బోగస్ సర్టిఫికెట్స్ నిర్మూలన కొరకు ఏర్పాటుచేసిన తొలి ఆదివాసీ సంఘం.ఇది 1).ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 2).ట్రేడ్ యూనియన్ 3).చారిటీ ట్రస్ట్ అను మూడు రకాల రిజిస్ట్రేషన్లతో ఏర్పాటైన జాతీయ స్థాయి సంఘం.ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 12 రాష్ట్రాలలో విస్తరించి ఉన్న ఏకైక ఆదివాసీ జాతీయ సంఘం.ఇది జాతీయ సంఘం కాబట్టి 1950 లో నోటిఫై చేసిన ఆదివాసీ తెగలు మాత్రమే ఇందులో ఉంటాయి.ఇది గొడుగు లాంటి జాతీయ సంఘం కాబట్టి ప్రాంతీయంగా ఏ సంఘంలో ఉన్న ఆదివాసీలు అయినా దీనిలో సభ్యత్వం తీసుకోవచ్చు.నాయకత్వం వహించవచ్చు.ఈ సంఘ సమావేశానికి ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జాతీయ ఆర్గనైజర్ మడివి నెహ్రూ, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చిట్టపులి శ్రీనివాస్ పడాల్, ఉపాధ్యక్షులు సవర జగన్నాయకులు,ప్రధాన కార్యదర్శి కారం దారయ్యా,ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమేలి సింహాచలం గారు మరియు నాయకులు హాజరవుతున్నారు. కాబట్టి పోలవరం జిల్లా అన్ని డిపార్ట్మెంట్ల ఆదివాసీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సి ఆర్ టి లు, కంటిన్జెంట్ ,డైలీ వేస్ , అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్స్ దినసరి కార్మికులు పరరీ ఉద్యోగులు ౦రియు ఇతరులు అందరూ హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాను.



# మామిడాల సూరిబాబు ఆధ్వర్యంలో మూడవరోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమం

**మండుటెండ లెక్క చేయకుండా మజ్జిగ లు పంపిణీ చేస్తున్న జనసేన పార్టీ నాయకులు**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)ప్రతినిధి.శివారెడ్డి.** గొల్లప్రోలు లో పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆశయాల మేరకు జనసేన పార్టీ ఇంచార్జ్ మామిడాల సూరిబాబు ఆధ్వర్యంలో మూడవరోజు బస్టాండ్ వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. జనసేన నాయకులు, వీర మహిళలు, మండుటెండర్లో ఎండల తీవ్రత కు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రజల దాహత్తిని తీర్చేందుకు దారి పొదువున వెళ్లే ప్రయాణికులకు, పనులు చేసుకునే సామాన్యులకు, వృద్ధులు, ప్రయాణికులకు మజ్జిగ లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మామిడాల సూరిబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆశయాల మేరకు మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమం ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎండాకాలం ముగిసే వరకు మజ్జిగ లు పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల కష్టాల్లో పాలు పంచుకోవడమే జనసేన లక్ష్యశీ అని రాజకీయాలు అంటే కేవలం, ఓట్లు, సీట్లు కాదని ప్రజలకు సేవ చేయడమే అని ఈ చలివేంద్రాశీ, మజ్జిగ పంపిని, కార్యక్రమం ఎండాకాలం ముగిసే వరకు నడుస్తుందని యువత పవన్ కళ్యాణ్ ఆయన చేసే సేవా మార్గంలో నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిరెడ్డి గంగ బాబు , బసా చిట్టిబాబు, మొగలి వీరబాబు,6వ వర్డ్ ఇంచార్జి బసా రాజా,గొల్లపల్లి చిన్న బాబి,, రాయవరం శ్రీను, తలారి శ్రీనివాస్, మొగలి రాజా, పేకేటి సుబ్రహ్మణ్యం(సుబ్బు), దండు వీరబాబు, తలారి కామరాజు, కర్రెడ్ల సత్తిబాబు, గండే కిరణ్, అరపి శ్రీను,అకిరెడ్డి శ్రీనివాసు,పంది శ్రీను,బుడంకాయల దొరబాబు,వినుకొండ అమ్మాజీ, మేడిశెట్టి నాగమణి గొల్లప్రోలు పట్టణ జనసైనికులు వీర మహిళలు , జనసేన పార్టీ నాయకులు, పాల్గొన్నారు....





## అనాధ శవానికి దహన కార్యక్రమాలు నిర్వహించిన మానవతా సభ్యులు

**రామాపురం ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** రామాపురం మండలం బండపల్లి బస్ స్టాప్ వద్ద గుర్తుతెలియని రోజు భిక్షాటన చేసుకునేటటువంటి వ్యక్తిని క్రితం రోజు చనిపోయినాడు శవానికి సంబంధించినటువంటి వారు ఎవరు రాకపోవడంతో రామాపురం మండలం ఏఎస్ఐ గోపి నాయక్ మరియు పిసి ఆదినారాయణ రోజున లకిరెడ్డిపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ నందు మార్చరీలో ఉంచడం బాడీ ఫ్రీజర్ లో ఉంచడం జరిగింది అలాగే శవానికి సంబంధించినటువంటి వారు ఎవరైనా వస్తారని ఉద్దేశంతో పేపర్ ప్రకటనలో వేయించిన కూడా ఎటువంటి స్పందన లభించకపోవడంతో శుక్రవారం లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది మరియు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తెలుగు యువత మండల అధ్యక్షుడు మరియు మానవతా స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షుడు అయినటువంటి కొలిమి పకీరయ్య అనాధ శవాన్ని శాంతి రథం ద్వారా హిందూ స్మశానవాటికైనా లక్కిరెడ్డి పల్లెలో హిందూ ధర్మ ప్రకారము ఆ శవానికి దహన కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఇందులో రామాపురం మండల ఏఎస్ఐ గోపీ నాయక్ పిసి ఆదినారాయణ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా వేదిక కార్యక్రమంలో రహదారుల సమస్య ల పరిష్కారం కోరుతూ

**అరకు ఇంచార్జ్ దొరకు వినతి పత్రం అందజేసిన అరకు పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు రాధిక.**



**అనంతగిరి మండలం. ఏప్రిల్ 24. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్. విజయనగరం జోనల్ ఆ.ర్టీ.సీ చైర్మన్ దొర అధ్యక్షతన ప్రజా వేదిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి మండల ప్రజలు. పార్టీ కార్యకర్తలు.నాయకులు విధిగా హాజరై పంచాయతీల పరిధి గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారాల కోరుతూ ఇన్చార్జి దొరకు వినతి పత్రాలు అందజేశారు. ఇందులో భాగంగా అరకు పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు పాంగి రాధిక గ్రామాలలో నెలకొన్న సమస్యలతో పాటు ముఖ్యంగా పాతకోట గ్రామానికి రహదారి సౌకర్యం లేదని అదేవిధంగా గ్రామంలో సి.సి రోడ్ల నిర్మాణాలు జరపాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవెరీ సుబ్బారావు. బి.జె.పి అధ్యక్షుడు సోమరాజు. జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి. ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్రావు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుశివ. సోమి నాయుడు. చిట్టి అరకు పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు రాధిక. అరకు నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు తడబారికమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతి .. కేసు నమోదు

**మృతి చెందిన నడిపి మల్లయ్య**



**చాగలమర్రి , ఏప్రిల్ 24( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల పరిధిలోని ముత్యాలపాడు గ్రామంలో కాళ్ల నడిపి మల్లయ్య ( 48) జీవితంపై విరక్తి చెంది శుక్రవారం ఉరి వేసుకుని మృతి చెందాడు. ఇతనికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. సుమారు 20 రోజుల క్రితం తన కుమారుడైన సాయికి నిశ్చితార్థమైంది. నిశ్చితార్థం ఇష్టం లేక తనకు మర్యాద ఇవ్వలేదని మనస్థాపం చెంది తెల్లవారుజామున చీరతో ఉరి వేసుకుని చనిపోయాడు. భార్య లక్ష్మపిర్యాలతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం..

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీకి పూలమాలలు వేస్తున్న అధికారులు..**



**చాగలమర్రి , ఏప్రిల్ 24( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో తాహిర్ హుస్సేన్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ ఇంజనీర్ కొండారెడ్డి, మండల ఇరిగేషన్ అధికారి హుస్సేన్, జూనియర్ అసిస్టెంట్ బషీర్, మండల కోఆర్డినేటర్ రాజ్ కుమార్, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యలంక బీచ్‌లో అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు శ్రీకారం



**బాపట్ల ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో పర్యాటక ఆకర్షణగా నిలిచిన సూర్యలంక బీచ్‌లో అడ్వెంచర్ స్పోర్ట్స్ ప్రారంభానికి వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా సూర్యలంక బీచ్‌ను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. శుక్రవారం బీచ్‌ను పరిశీలించిన ఆయన, అడ్వెంచర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.పర్యాటకులకు కొత్త అనుభూతిని కలిగించేలా పారా మోటరింగ్, జెట్టీలు, ఏటీవీ వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తున్నామని చెప్పారు. బీచ్‌లో స్నానాల సమయంలో ప్రమాదాలు జరగకుండా వాచ్ టవర్స్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేయడంతో పాటు, ఆరు వాచ్ టవర్స్, మూవబుల్ ఎలక్ట్రిక్ జీపులను అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.అడ్వెంచర్ స్పోర్ట్స్ ఏర్పాట్లు వైమానిక కేంద్రానికి ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని అనుమతులతో ప్రారంభించాలని స్పష్టం చేశారు. రెండు రోజుల్లోనే స్పోర్ట్స్ ప్రారంభానికి చర్యలు పూర్తి చేయాలని సూచించారు. ఇందుకోసం సుమారు 100 మీటర్ల స్థలాన్ని కేటాయించేందుకు సర్వే అధికారులు యుద్ధప్రాతిపదికన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.స్వదేశీ దర్శన్ పథకం ద్వారా అభివృద్ధి చెందుతున్న సూర్యలంక బీచ్, భవిష్యత్తులో గోవా తరహా ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, ఉల్లాసంగా గడిపే వాతావరణాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీవో గ్లోరియ, తాసిల్దార్ సలీమా, సర్వే, ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని బద్వేల్ పట్టణంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ శ్రీ వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డి.సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధాతో పాటు నియోజకవర్గంలోని వైయస్ఆర్‌సీపీ అగ్ర నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత, పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, విద్య, హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా ఉండాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదని, దేశంలోని పీడిత, బలహీన వర్గాలకు న్యాయం సాధించిన మహానేతని ఆయన చూపిన మార్గం వల్లే ఈరోజు మనం సమాన హక్కులతో జీవిస్తున్నామని అంబేద్కర్ గారి ఆశయాలు ప్రతి ఇంటికి చేరాలని విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని ఆయన చెప్పిన మాటలు ఇప్పటికీ ప్రామాణికమేనని అందుకే విద్యను ఆయుధంగా మార్చుకుని ముందుకు సాగాలని వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేసిందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేసిందని మనందరం అంబేద్కర్ గారి స్ఫూర్తితో సమానత్వ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని అదే ఆయనకు నిజమైన నివాళి" అని ఎంపీ అవినాష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం నియోజవర్గంలో బూత్ అబ్జర్వర్ గా రమణారావు చురుకైన పర్యటనలు





- అన్నేరావు పేట , కునపరాజుపర్వ గ్రామాల్లో పార్టీ బలోపేతం పై దృష్టి
- పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని దిశానిర్దేశం
- గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు బలమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలి
- ప్రతీ బూత్ లో పార్టీకి అనుకూల వాతావరణం సృష్టించాలి
- ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు

**మైలవరం ,ప్రజాజ్యోతి న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మైలవరం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు బూత్ అబ్జర్వర్ గా నియమితులైన ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నేరావు పేట , కునపరాజుపర్వ గ్రామాల్లో శుక్రవారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ,పార్టీ కార్యకర్తలతో సమావేశమై పార్టీ స్థితిగతులను సమీక్షించారు. అనంతరం ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. గ్రామ స్తాయి నుండి బూత్ స్థాయి వరకు బలమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. పార్టీ నాయకత్వం ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ ,ప్రతీ ఓటరు తో అనుసంధానం పెంచుకోవాలని సూచించారు. ప్రతీ బూత్ లో పార్టీకి అనుకూలమైన వాతావరణం సృష్టించాలని ,ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తే ప్రజలకు పార్టీపై మరింత విశ్వాసం పెరుగుతుందన్నారు. కార్యకర్తలు ఐకమత్యంతో పని చేసి రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకపోతే ఇంధనం లేదు మే 1 నుంచి కొత్త నిబంధన

రోడ్డు ప్రమాదాలను తగ్గించడంతో పాటు మాదకద్రవ్యాల నియంత్రణపై కఠిన చర్యలు చేపడుతున్న బాపట్ల జిల్లా పోలీసులు,

మే 1 నుంచి నో హెల్మెట్ -- నో ఫ్యూయల్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు.



**బాపట్ల ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణపై సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, యువతను గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల మాదకద్రవ్యాల విక్రయం, వినియోగంలో పాల్గొన్న 29 మందిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపినట్లు చెప్పారు. గత మూడు నెలల్లోనే 418 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించామని, భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో అన్ని శాఖలు కలిసి సంయుక్తంగా పనిచేయడం అవసరమని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్న ఎస్పీ, ఫేస్ వాష్ అండ్ గో, నాకాబంది, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతో పాటు రహదారి భద్రతపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. నేషనల్ హైవే అథారిటీతో కలిసి ప్రమాద ప్రదేశాలను గుర్తించి భద్రతా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ ప్రాణనష్టం జరుగుతున్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో శిరోరక్ష – – ప్రాణరక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, పోలీస్ సిబ్బంది సహా ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా హెల్మెట్ వినియోగంలో ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఇప్పటికే పోలీస్ శాఖలో 100 శాతం హెల్మెట్ వినియోగం అమలులో ఉందన్నారు. ఇతర శాఖల సిబ్బంది కూడా దీనిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు.హెల్మెట్ వినియోగాన్ని కట్టుదిట్టం చేసేందుకు మే 1 నుంచి జిల్లా కేంద్రంలో నో హెల్మెట్ నో ఫ్యూయల్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు పెట్రోల్ బంక్ యాజమాన్యాలతో ఇప్పటికే చర్చలు పూర్తి చేసినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై డ్రైవింగ్ లైసెన్సుల రద్దు వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, ఈగల్ సెల్, రోడ్ అండ్ ట్రాన్స్పోర్ట్ అధికారులు ఆర్ అండ్ బి, నేషనల్ హైవే అథారిటీ అధికారులు తదితర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి, ఏప్రియల్ 24,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు మలకపల్లి సొసైటీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి ఆయన సతీమణి రాధారాణి దంపతుల ఆధ్వర్యంలో చౌదరి తల్లిదండ్రులు కీర్తిశేషులు జొన్నలగడ్డ తాతలు, లక్ష్మీ తులసి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన నియోజవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహబంధాలు పెరిగి శరీర దారుఢ్యం మానసిక ఉల్లాసంపొంది ఆరోగ్యవంతంగా ఉంటారని కాబట్టి యువత చదువుతోపాటు క్రీడల పైన దృష్టి పెట్టాలన్నారు. జిల్లావ్యాప్తంగా 35 టీములు ఈ పోటీలలో పాల్గొననున్నాయి. ఈ కార్యక్రమంలో కంటమణి రామకృష్ణ , మద్దిపట్లశివరామకృష్ణ, టిడిపి మండల అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్, ఎంపీపీ పోసిరాజు, మద్దిపాటి ప్రకాశం, కాకర్ల సత్యేంద్ర, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు తిగిరిపల్లి గోపి, బోడపాటి గంగరాజు,మరియు కూటమి నాయకులు కార్యకర్తలు , యువత పాల్గొన్నారు

## శ్రీ సీతారామ ఆలయ పునఃనిర్మాణం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముప్పిడి





**తాళ్లపూడి, ఏప్రియల్ 24,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో ఉన్న శ్రీ సీతారామ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి వేద పండితులతో వేదమంత్రాలు నడుమ శాస్త్రోక్తంగా పూజలు చేసి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2027 పుష్కరాల గ్రాంట్ లో భాగంగా ఆలయ నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరయ్యాయని ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు ఆలయ నిర్మాణ పనులలో పాలుపంచుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు శ్రీరాముడు ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బయ్య చౌదరి దంపతులు, కంఠమని రామకృష్ణ,మద్దిపట్ల శివరామకృష్ణ, జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి ఏవి సుబ్బారావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి నామా సూర్య ప్రకాష్ రావు (చిట్టిబాబు), టిడిపి మండల అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్, మద్దిపాటి ప్రకాశం,కాకర్ల సత్యేంద్ర, కోడి శంకరం, బోడపాటి గంగరాజు, కూచిపూడి గణపతి, మరియు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఆదినారాయణ ఎంపిక..

సన్మానిస్తున్న అధికారులు



**చాగలమర్రి , ఏప్రిల్ 24( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల పరిధిలోని శెట్టివీడు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆదినారాయణ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ కార్యదర్శిగా ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నారాయణను సత్కరించారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పథకాలను అమలుపరుస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు విధులు నిర్వహిస్తున్న ఆదినారాయణ మరిన్ని ప్రశంస పత్రాలను అందుకోవాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, పిఆర్ ఇంజనీర్ కొండారెడ్డి, సచివాలయ సిబ్బంది ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# మంగంపాడులో పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగా

**--గ్రామ సభలో తాగునీటి సమస్యలపై తక్షణ చర్యలు.**
**--బోర్లు, ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులకు అధికారుల హామీ.**
**--యువత రాజకీయాల్లోకి రావాలని నాయకులు పిలుపు.**
**--పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఆర్.ఎస్.ఎస్. రాజు ,సెక్రటరీ ఎన్. రఘుబాబు,ఎంపీటీసీ కరకా వెంకటరమణ.**

**ప్రజాజ్యోతి మోతిగూడెం ఏప్రిల్ 24 :** మండలం లో బొడ్డగండి గ్రామ పంచాయతీ పరిధిలోని మంగంపాడు గ్రామంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఆర్.ఎస్.ఎస్. రాజు ఆదేశాల మేరకు, పంచాయతీ సెక్రటరీ ఎన్. రఘుబాబు ఆధ్వర్యంలో, ఎంపీటీసీ కరకా వెంకటరమణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ రమణ మాట్లాడుతూ, 1993లో 73వ రాజ్యాంగ సవరణ అమలులోకి వచ్చిన జ్ఞాపకార్థంగా పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ స్వయంపాలనకు పంచాయతీ రాజ్ వ్యవస్థ పునాది అని, పల్లెల అభివృద్ధి మరియు సమ్మిళిత పాలనకు ఇది కీలకమని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధికి యువత రాజకీయాల వైపు దృష్టి సారించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాలలో సేవచేస్తే గౌరవం, తృప్తి లభిస్తుందని వివరించారు. సభలో శరంకోట అబ్బాయిరెడ్డి, నైని లచ్చిరెడ్డి, మరిగెల తెల్లనయ్యరెడ్డి, నైని పండయ్యలు మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామసభలే సరైన వేదిక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్న మంచినీటి బోర్ల సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, ఎంపీటీసీ రమణ ఎంపీడీవో బాపన్నదొరకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీనిపై స్పందించిన అధికారులు రేపు ఉదయం వై.రామవరం నుంచి మరమ్మతుల సామాగ్రి పంపనున్నట్లు తెలిపారు.అలాగే మంగంపాడులోని సత్యసాయి వాటర్ స్కీమ్ ట్రాన్స్ఫార్మర్ దెబ్బతిన్న కారణంగా త్రాగునీటి సమస్య తలెత్తిందని గ్రామస్తులు వివరించగా, సంబంధిత ట్రాన్స్‌కో ఏఈ దొర సమస్యను పరిష్కరించేందుకు రేపే కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తామని హామీ




ఇచ్చారు.ప్రజల సమస్యలపై వెంటనే స్పందించిన అధికారులకు ఎంపీటీసీ రమణ సభ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నైని ధర్మయ్య, తోయ సన్యాసిరెడ్డి, గిరిజన సంఘాల ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, రైతులు, యువకులు, పంచాయతీ సిబ్బంది రాజు, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలిపిడిఎస్ యు

**గుర్తింపు లేని రక్షంద జూనియర్, ఎన్.ఆర్.ఐ జూనియర్ కళాశాలల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**గుంతకల్లు పట్టణంలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల పై అనంతపురం జిల్లా ఆర్ఐఓ కి ప్రత్యేక ప్రేమ వెనక కారణం ఏమిట**

**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) ఆధ్వర్యంలో గుంతకల్లు ఏ.వో గోవింద్ రెడ్డి కి వినతిపత్రం**

**గుంతకల్లు ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో ముందస్తు అడ్మిషన్లు సేకరిస్తు నా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు పై చర్యలు తీసుకోవా లని ఏ.వో గోవింద్ రెడ్డి కి శుక్రవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి. ఎస్.యు నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి.రాజేష్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థ లు విచ్చలవిడిగా బరితెగించి అకాడమికర్ స్టార్ట్ కాకున్న ముందే గడప గడప తిరుగు తు ముందస్తు అడ్మిషన్లు సేకరిస్తున్నరూ. అదేవిధంగా పట్టణంలో గుర్తింపు లేని ప్రైవేట్ కళాశాలలు విచ్చల విడిగా ఫ్లెక్సీలు నిర్వహించి. ఆ యొక్క కళాశాలల యొక్క పాంప్లెట్లను పబ్లిసిటీ చేసుకుం టూ మా యొక్క కళాశాల ఫ్యాకల్టీ బాగుంటుంది, ఆ యొక్క కళాశాల యొక్క ఫ్యాకల్టీ బాగుండదు మా యొక్క కళాశాల యొక్క ఫ్యాకల్టీ బాగుంట ంందంటూ, పోటాపోటీగా దిగుతూ గుంత కల్లు పట్టణంలో ఉన్నటువంటి పేద ప్రజల దగ్గరికి వెళ్లి విద్యా ర్థుల యొక్క తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వాళ్ళ ను కళాశాలలో చేర్పించుకునే విధంగా చేస్తున్నారు. అదేవి ధంగా పట్టణంలో రక్షంద జూనియర్ కళాశాల, ఎన్. ఆర్.ఐ జూనియర్ కళాశాలకు ఇంకా గుర్తింపే రాలేదు అప్పు డే ముందస్తు అడ్మిషన్లు ప్రారం భమని ప్రతి ఒక్క గ్రామానికి తిరిగి కళాశాల యొక్క పేరు ను ప్రచారం చేసుకుంటూ ఉన్నారు కావున మీరు తక్షణమే గుంతకల్లు పట్టణం లో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్




కళాశాలల పైన చర్యలు తీసుకొని గుర్తింపు లేని కళాశాలలను వెంటనే సీజ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు గుంతకల్లు పట్టణ నాయకులు సాయి,అరవింద్, పి.కమల్, రోహిత్,వినయ్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# గ్రామ స్వరాజ్యం సాధనకు సమన్వయం కీలకం: డిపివో ప్రభాకరరావు

**బాపట్ల ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్లలో శుక్రవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక డిడివో కార్యాలయ మీటింగ్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కే.ఎల్. ప్రభాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామ సీమల సౌభాగ్యమే దేశాభివృద్ధికి పునాది అని ఆయన పేర్కొన్నారు. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక స్వపరిపాలనకు బలమైన పునాది పడిందని, 29 శాఖలను గ్రామ పంచాయతీల పరిధిలోకి తీసుకువచ్చి ప్రజల సర్వతోముఖ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. స్వర్ణ పంచాయతీ, డిజిటల్ వ్యవస్థల ద్వారా పంచాయతీ రాజ్ శాఖను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బలోపేతం చేస్తూ రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతోందన్నారు. బాపట్ల డివిజనల్ అభివృద్ధి అధికారిణి సి.హెచ్. విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, ఉపాధి హామీ, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాల సాధనకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికీ చేరాలనే ఉద్దేశంతో డివిజనల్ స్థాయిలో డిడివో పోస్టును ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.

పారిశుధ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ 'స్వచ్ఛరథం' వంటి కార్యక్రమాలతో చెత్త రహిత, సుందర గ్రామాల నిర్మాణానికి కట్టుబడి ఉందని, ఈ లక్ష్య సాధనలో ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామాల పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులను డిపివో, డిడివో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివోలు జి. రామకృష్ణ, పల్నాటి శ్రీరాములు, కె. వెంకటేశ్వర్లు, సుజాత, ఏఓలు చక్రధరరావు, జె.బి.ఎస్. రజని తదితరులు పాల్గొన్నారు.




# కరెంటు కోత..ఉక్కపోత

**దువ్వూరు, ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి )** భానుడి భగభగలతో పగలు ఉక్కపోతకు రాత్రిళ్లు అప్రకటిత విద్యుత కోతతో దువ్వూరు మండల కేంద్రం ప్రజలు అల్లాడిపోతున్నారు.ఈ విద్యుత్ కోతలు మండల కేంద్రం వరకే ఉందొ లేక మండల వ్యాప్తంగా ఉందొ తెలియదు.ఎండలకు పగలు ఎలాగోలా నెట్టుకొస్తున్నా రాత్రిళ్లు అప్రకటిత విద్యుత కోతలతో వారు ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు. గత నాలుగు రోజులుగా ఎండలు మండిపోతున్న విషయం అందరికీ తెలిసిందే. గతవారం శనివారం దాకా 36 డిగ్రీలు ఉన్న ఎండ ఆదివారం నుంచి అమాంతం 45, 46 డిగ్రీలకు చేరుకుని ప్రజల మాడు పగలగొడుతోంది. పగలు శీతల పానీయాలు, మజ్జిగ, కొబ్బరి బోండాం, నన్నారి, నిమ్మ కాయ సోడ వంటి చలువ చేసే పానీయాలతో ఎండ వేడిమి నుంచి తప్పించుకుంటున్న ప్రజలకు రాత్రిళ్లు మాత్రం కాళరాత్రులు అవుతున్నాయి. మొన్నటికి వరకు ప్రధాన రహదారి లో దర్గా వద్ద ఉన్న విద్యుత్ వలయం కాలిపోవడంతో ప్రజలు రెండు రోజులు ఇబ్బందిపడ్డారు.శుక్రవారం రాత్రి 8 నుంచి 9 గంటలకు ,11.00 గంటల నుంచి మధ్యలో విద్యుత సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఉక్కపోతతో నిద్ర రాక అవస్థలు పడుతున్నారు.అప్రకటిత విద్యుత కోతలపై అధికారులు చేతులెత్తేస్తున్నారు. ప్రధాన సప్లై నుంచే సరఫరా లేదని, అటువంటప్పుడు తాము ఏమీ చేయలేమని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. పగలంతా ఎండకు ఎండుతూ పనిచేసే తాము రాత్రిళ్లు కంటి మీద కునుకు వేయలేకపోతున్నామని వాపోతున్నారు.వేసవికాలం అసలే ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు,రాత్రి వేళలో కాకుండా సాయంకాలం వేళలో కరెంట్ కోతలు విధిస్తే బాగుంటుందని ప్రజలు విద్యుత్ అధికారులను కోరుతున్నారు.



# బొర్రా శివ కుమార్,శవంగా గుర్తింపు!..

**తల్లి బొర్రా సత్యవతి ధ్రువీకరించారు!..**
**రక్త సంబధీకులకు డెడ్ బాడీ అప్పగింత!..**
**లిఎస్సై ఎస్.డి. సాధిక్!..**

**వి.ఆర్.పురం,ఏప్రిల్24(ప్రజాజ్యోతి** ప్రతినిధి)గురువారం ,గోదావరి నదిలో కొట్టుకునివచ్చిన మగశవం రాజుపేట గ్రామానికి చెందిన, బొర్రా శివకుమార్,దిగా అతనితల్లి సత్యవతి ,ధ్రువీకరిం చినారు.నేడు శుక్రవారం ,సదరు బొర్రా శివ కుమార్, శవానికిపోస్టుమార్టం నిర్వహించి, వారిరక్త బంధువులకు దహన సంస్కారముల నిమిత్తం అప్పగించడం జరిగిందని,ఎస్సై ఎస్.డి సాధిక్, వివరించారు.



# గ్రామాల అభివృద్ధికి పునాది పంచాయతీరాజ్ వ్యవస్థ

**- తోలాపి గ్రామంలో పంచాయతీ రాజ్ దినోత్సవం కార్యక్రమం**
**- గ్రామసభ ,ఉచిత వైద్య కంటి శిభిరం ఏర్పాటు**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి పంచాయతీ రాజ్ వ్యవస్థ పునాది అని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. పొందూరు మండలం తోలాపి గ్రామంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సమక్షంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ మేరకు గ్రామస్తులు తమ సమస్యలను ఎంపిడిఓ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి ,ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ హేమలతను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలను ,గ్రామంలో నెలకొన్న సమస్యలను,గ్రామాల అభివృద్ధికి సంబంధించిన మార్గాలను తెలుసుకుని ,వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు సరైన పోషకాహారం ,సంరక్షణ అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చి ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి వడగా జనార్ధన రావు , గ్రామపెద్దలు ,సిబ్బంది పాల్గొన్నారు.

# రాపాక గ్రామంలో పి.డి. ఎం. ఎస్ కిట్స్ తయారీ




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రాపాక గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ఏపీ.సి. ఎన్.ఎఫ్ కేడర్ ఆధ్వర్యంలో ప్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్ కిట్ల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 511 కిట్లు తయారు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతీ కిట్ ను 15 కిలోల బరువుతో తయారు చేయడం జరిగిందని ,రైతులు ఒక ఎకరానికి ఒక కిట్ ను వినియోగించేలా తయారు చేయడం జరిగిందని తెలిపారు. ముందస్తు వర్షాకాల వ్యవసాయానికి రైతులను సిద్ధం చేయడం , సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని తెలిపారు. ఋతుపవనాలు ప్రారంభం కాకముందే వేసవి దుక్కులు చేసుకుని ,పొడి విత్తనాలను విత్తడం దీని ప్రత్యేకత అని పేర్కొన్నారు.రైతులు ఈ కిట్లను వినియోగించి మంచి దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ .ఎఫ్. ఏ ఐ.సి.టి శివ కృష్ణ ,ఎఫ్.ఎం.టి భాస్కర్ ,హైమావతి , సి.డి.ఎఫ్ మల్లేష్ , రవికుమార్ , ఐ.సి.ఆర్.పి.ఎస్ ,టి.ఐ.సి.ఆర్.పి.ఎస్ రైతులు పాల్గొన్నారు

# అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** ద్వేల్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించిన బద్వేల్ నియోజకవర్గంలోని ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, ఎంఈఎఫ్ అనుబంధ సంఘాల నాయకుల సమక్షంలో ఎర్రబల్లె ఓబయ్య, జాతీయ నాయకులు సిరంగి దేవానందం, హనుమంతు వెంకటసుబ్బయ్య ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఈడి, ఎంఇఎఫ్ సీనియర్ నాయకులు జాల గురయ్య, బీసీ సంఘ నాయకులు పి.చంద్రశేఖర్, ఏ. రామసుబ్బయ్య, దళిత సంఘాల నాయకులు ఓఎస్పి ప్రసాద్, ఎంఇఎఫ్ నాయకులు సగిలి బాలయ్య, దాసరపల్లి సురేష్, పిడతల వెంకటేశు, ఒద్దెపోగు రవి, సోమిరెడ్డి పల్లె ప్రసాద్, నాగిపోగు రాజారావు, సివి రమణ, గొల్లపల్లి జయరాజు, ఆసి, మునయ్య, నాగిపోగు ప్రసాదు, రమణ, గొల్లపల్లి ప్రకాష్, పిడతల రవి, మొదలు వారు పాల్గొన్నారు



## వివాహ గృహప్రవేశం వేడుకల్లో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు.

తేది. 24/04/2026.






**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్.పాతపట్నం మండలం దశరధపురం గ్రామం లో శివాల వారి వివాహనికి హాజరై కల్పనబిగురురామ్ సాయి నూతన వదు వరులను ఆశీర్వదించిన శ్రీకాకుళం జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు. అలాగే అయినతో పాటుగా పాతపట్నం మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు మరియు తదితరులు పాల్గున్నారు. అనంతరం అక్కడనుండి పాతపట్నం మండలం సరాలి గ్రామం లో జరుగుతున్నటువంటి పోలాకి తిరుపతిరావు నారాయణమ్మ దంపతులు గృహప్రవేశ ఆహ్వానం మేరకు హాజరైనటువంటి శ్రీకాకుళం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆయనతో పాటుగా పాతపట్నం మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు మరియు అక్కడ ఉన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ తో మహిళలకు రక్షణ

**- ప్రతీ ఒక్క మహిళా తమ స్మార్ట్ ఫోన్ లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి**

**- శక్తి టీమ్ 2 ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ**





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస మండలం , అక్కులపేట గ్రామంలో శుక్రవారం నాడు ఆమదాలవలస సర్కిల్ శక్తి టీమ్ 2 ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ, వుమెన్ పీసీ ధనలక్ష్మి ఆమదాలవలస పోలీస్ స్టేషన్ ఎస్ ఐ సీపాన కాంతారావు ఆధ్వర్యం లో అక్కులపేట ఫీల్డ్ అసిస్టెంట్ కళ్యానీ సహకారం తో ఆ గ్రామ ఉపాధిహామీ కార్మికులు సుమారు150 మంది కి శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం , మహిళలకు పిల్లలకు ఈ యాప్ ఏవిధంగా ఉపయోగ పడుతుంది అనే విషయాన్ని గురించి, మహిళలకు పిల్లలకు మాన,ప్రాణ,ధన నష్టం జరగకుండా కాపాడటం లో శక్తి యాప్ ఉపయోగం దాని అవశ్యకత గురించి వివరించారు.అలాగే సైబర్ సెక్యూరిటీ నెంబర్ 1930 , చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్ నిర్మూలన, పిల్లలపై లైంగిక దాడులు నివారణలో 1098 హెల్ప్ లైన్ నెంబర్ పాత్ర , పోలీస్ ఎమర్జెన్స్ కాంటాక్ట్ 100,112 ల గురించి, వుమెన్ ట్రాఫికింగ్ సందర్భం లో 1091 హెల్ప్ లైన్ ను,వరకట్న వేధింపుల సమయం లో 1097, వుమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181, ఫైర్ సర్వీస్ నెంబర్101, రోడ్డు ఆక్సిడెంట్ సందర్భం లో 1073,మొదలగు హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి మహిళలకు,గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

## మహాభారతం యజ్ఞంలో భీష్ముని విజయం





**రామపురం ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** మండలంలో జరిగినటువంటి మహాభారత యజ్ఞ కార్యక్రమంలో. భీష్మ విజయం కర్ణుని జననం కథను. హరికథ భాగవతారని. శారద గొప్పగా హరికథ రూపంలో ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నారు. కర్ణుని జననం కథలు దుఃఖ రూపంలో హరిదాసు భక్తతులను. దుక్క సాగరంలో మరిపించారు. హరిదాసు శారద భక్తాదులకువిజ్ఞప్తి. మహాభారత కథను భక్తిశ్రద్ధలతో వినాలి కానీ కాలక్షేపం కోసం ఉండకూడదు ఎంతో భక్తి శ్రద్ధలతో వినాలని అన్నారు తబలిస్ట్. సోమశేఖర్. శివతాండవం అద్భుతంగా వాయించి బత్తాదులను. ఆనందంతో ముంచి ఎత్తారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు భక్తాదులకు కమిటీ తరపున అన్నప్రసాద కార్యక్రమం జరిపించారు. హరిదాసు. శారద హార్మోనిస్ట్ ఏ సుదర్శన్ తబలిస్ట్. ఎం.కె. సోమశేఖర్ వైలెన్. ఎం. హేమ కుమార్ మహాభారత ధర్మకర్త శ్రీ మద్దిరేవుల రమేష్ రెడ్డి. ఆగ్రో వెంకట్రాంరెడ్డి. అయోధ్య పురం. చిన్న రెడ్డి. గాలివీటి దామోదర్ నాయుడు. పేయ్యాలవెంకటసుబ్బయ్య. గంపసుబ్బరాయుడు. జీవి రమణ. సూర్యనారాయణ రెడ్డి. భక్తవత్సల రెడ్డి. ప్రసాద్. అయోధ్య పురం బబుల్ రెడ్డి.పి.మహేష్. వెంకటేష్. పాల్గొన్నారు.

## పనిచేయని ఎస్బిఐ ఎటీఎంలు, ఖాతాదారులకు తప్పని తిప్పలు




**దువ్వూరు,ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల ప్రజలకు ఒక ప్రక్క గ్యాస్ కష్టాలు, మరో ప్రక్క పెట్రోల్,డీజిల్ కష్టాలే అనుకుంటే,ఇంకొ ప్రక్క ఈ ఎటీఎంల కష్టాలు తప్పడం లేదు.వినియోగదారులకు 24 గంటలు అందుబాటులో ఉండాల్సిన ఏటీఎం లు గత మూడు రోజులుగా పనిచేయక పోవడంతో, ఏటీఎం వినియోగదారులు అనేక అవస్థలు పడుతున్నారు. ఏటీఎం కార్డు ఉపయోగించి, నగదు కోసం వచ్చిన వారికి ఆ ఏటీఎంలో నిరాశే ఎదురవుతుంది. దువ్వూరు మండల కేంద్రంలో ఉన్న రెండు ఎస్బిఐ ఏటీఎంలు పనిచేయడం లేదని ఎస్బిఐ ఖాతాదారులు వాపోతున్నారు.తమ తమ అవసరాల కోసం ఏటీఎం దగ్గరకు వచ్చే విద్యార్థులు, కౌలు రైతులు, సామాన్య మధ్యతరగతి ప్రజలు నగదు తీసుకునేందుకు వచ్చి, నిరాశతో వెను తిరుగుతున్నారు. బ్యాంకు అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్థం.కనీసం ఏటీఎంలో నగదు లేదని,పనిచేయడం లేదనో బోర్డు కూడా పెట్టలేని పరిస్థితి నెలకొంది.

## అమ్మవారి సన్నిధిలో మూడు రోజులు కబడ్డీ పోటీలు.

**ఆలయ చైర్మన్ అక్కంద్ర సన్యాసి.**





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్.పాతపట్నం పాతపట్నం మండల కేంద్రంలో కొలువైయున్న ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారు 51 వ వార్షికోత్సవం మహోత్సవాలలో భాగంగా నేడు శనివారం నుంచి మూడు రోజులు పాటు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలుకు సిద్ధం చేశామని ఆలయ కమిటీ చైర్మన్ అక్రందర సన్యాసి తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో పాల్గొనే వారు శనివారం 1 గంట లోపల కబడ్డీ ఆటగాళ్ల పేర్లు నమోదు చేసుకోవాలని, ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని ఆలయ అధికారి సుధాకర్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమం ఫ్లడ్లైట్ల వెలుతురులో కనుల పండుగగా జరుగుతోందని ఆసక్తి కలిగిన వారు వచ్చి వారి యొక్క క్రీడా స్ఫూర్తి నిరూపించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందుతారని ఆలయ కార్యనిర్వాహన అధికారి వాసుదేవరావు తెలిపారు.

## దివ్యాంగుల పట్ల ఆప్యాయతతో నిలిచిన ఎమ్మెల్యే



**బాపట్ల ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల సమస్యలు వినేందుకు వచ్చిన ప్రజాప్రతినిధి కాదు. సమస్యతో వచ్చిన వారివద్దకే స్వయంగా చేరుకుని భరోసా ఇచ్చిన నాయకుడిగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. బాపట్ల మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని ప్రజా దర్బార్ కార్యక్రమంలో శుక్రవారం హృదయాన్ని తాకే అరుదైన దృశ్యాలు కనిపించాయి. ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించిన కార్యక్రమంలో దివ్యాంగుల పట్ల ఎమ్మెల్యే ప్రదర్శించిన మానవత్వం అక్కడున్న వారిని కదిలించింది. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (పి-4) కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్‌కు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన ఓ దివ్యాంగ మహిళ రిక్షా దిగి లోపలికి రాలేని పరిస్థితిలో ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే, వెంటనే తన సీటు నుంచి లేచి స్వయంగా బయటకు వెళ్లారు. ఆమె వద్దకే చేరుకుని సమస్యను ఓర్పుగా విని, త్వరిత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే కార్యాలయంలోకి వచ్చిన మరో దివ్యాంగుడి వద్దకు కూడా ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి, అతని పక్కనే కూర్చొని భుజంపై చేయి వేసి ఆప్యాయంగా మాట్లాడారు. అధికార హోదా కంటే ఆత్మీయత గొప్పదని, ప్రజలే తనకు ముఖ్యమని తన వ్యవహారశైలితో మరోసారి చాటిచెప్పారు. సాధారణంగా ప్రజలు ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లే పరిస్థితుల్లో, తానే ప్రజల వద్దకు వెళ్లి వారి బాధలను తెలుసుకోవడం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ప్రత్యేకతగా నిలుస్తోందని అక్కడున్న వారు అభిప్రాయపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు తన పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజా దర్బార్‌లో కనిపించిన ఈ మానవీయ దృశ్యం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## శక్తి యాప్‌తో యువతి రక్షణ నిందితుడు అరెస్ట్



**మంగళగిరి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి ప్రతినిధి** శక్తి యాప్ సహాయంతో మంగళగిరి రూరల్ పోలీసులు మరోసారి వేగంగా స్పందించి యువతిని ప్రమాదం నుంచి రక్షించారు. బెంగళూరు నుంచి విజయవాడకు వచ్చిన యువతి కాజా టోల్‌గేట్ సమీపానికి వెళ్లేందుకు ఆటోలో ప్రయాణిస్తుండగా డ్రైవర్ అనుమానాస్పదంగా ప్రవర్తించడంతో ఆమె శక్తి యాప్ ద్వారా పోలీసులను అప్రమత్తం చేసింది. లైవ్ ట్రాకింగ్ ఆధారంగా పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని యువతిని సురక్షితంగా రక్షించి, పరారికి యత్నించిన నిందితుడు బొమ్మనపల్లి ఫణీంద్రను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం యువతిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్, వేగంగా స్పందించిన పోలీసులను అభినందిస్తూ మహిళలు తమ భద్రత కోసం శక్తి యాప్ వినియోగించుకోవాలని సూచించారు.

## రోడ్లపై కుప్పలు.. వాహనదారులకు తిప్పలు

**దువ్వూరు,ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు టు మైదుకూరు కు వెళ్లే దారిలో పుల్లారెడ్డి



పేట, పాత దువ్వూరు లోని అంజినేయ స్వామి దేవాలయం,గోరి స్వామి దర్గా సమీపంలో రైతులు పండించిన మొక్క జొన్న విత్తనాలు, ఉడక పెట్టిన పసుపు కొమ్ములు ఆరబోసి ఉంచారు.దీంతో వాహనదారులు ఒక వైపు నుంచే ప్రయాణం చేయాల్సి వస్తుంది. రాత్రి వేళల్లో ఆ రోడ్డుపై వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. కొన్ని చోట్ల అయితే ఆరబోసి ఉచ్చడానికి ఉపయోగించిన రాళ్లను, అలాగే రహదారి పై రాళ్లు వదిలిపెట్టి పోవడం జరుగుతుంది.ప్రమాదాలు జరగకుండా రైతులు తగు సూచికలు ఏర్పాటు చేసి, రహదారిపై ఉన్న రాళ్లను తొలిగించాలని వాహనదారులు కోరుతున్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇద్దరికి జైలు,మరో ఇద్దరికి జరిమానా-ఎస్సై జి సతీష్ కుమార్

**కాకినాడ జిల్లా ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో



కిర్లంపూడి మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగిస్తున్నారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరక పెద్దాపురం డీఎస్పీ కె వి సత్యనారాయణ మార్గదర్శకత్వంలో జగ్గంపేట సీఐ బి తిరుపతిరావు ఆధ్వర్యంలో కిర్లంపూడి ఎస్సై జి సతీష్ కుమార్ సిబ్బందితో కలిసి కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద నిరంతర డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ నలుగురిని ప్రత్తిపాడు కోర్టులో హాజరుపరచగా,కోర్టు తీర్పు ప్రకారం ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా,మిగిలిన ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై జి సతీష్ కుమార్ తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని పోలీసులు హెచ్చరిస్తూ,ఇలాంటి ఉల్లంఘనలపై భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

**ఇసుక ర్యాంపుల దారులు మూసివేత**



**ఎటపాక, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు రెవెన్యూ మరియు పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా రంగంలోకి దిగారు. శుక్రవారం ఎటపాక మండలంలోని పలు ప్రాంతాల్లో అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. కన్నాయిగూడెం, కొల్లుగూడెం గ్రామాల్లో ఉన్న ఇసుక ర్యాంపుల నుండి అక్రమంగా ఇసుక తరలిపోతుందన్న సమాచారంతో తహసీల్దార్ కె. శ్రీనివాసరావు, సి.ఐ ఎం. కన్నపరాజు, ఎస్.ఐ జి. అప్పలరాజు పర్యవేక్షణలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇసుక రవాణా వాహనాలు రాకుండా జేసీబీ సహాయంతో ర్యాంపులకు వెళ్లే రహదారుల్లో భారీ గోతులు తవ్వించి రాకపోకలను నిలిపివేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మండలంలో అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసాగుతుందని వారు తెలిపారు.

## పెద్దనాపల్లిలో పంచాయతీ రాజ్ దినోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి




**కాకినాడ జిల్లా ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు,ఏలేశ్వరం మండలం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ముఖ్యఅతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు.గ్రామ స్థాయి పాలన బలోపేతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని ఆయన తెలిపారు.పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని,ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు చేరుతున్నాయని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి,ఎంపీడీఓ రామరాజు వర్మ,సచివాలయం సిబ్బంది,ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సమీరా రెడ్డి గ్రాండ్ రీ-ఎంట్రీకి సిద్ధం

### స్టార్ హీరో ప్రాజెక్ట్‌తో సెకండ్ ఇన్నింగ్స్

ఒకప్పుడు టాలీవుడ్‌లో గ్లామర్, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి సమీరా రెడ్డి మళ్లీ వెండితెరపై మెరిపించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సుదీర్ఘ విరామం తర్వాత ఆమె రీ-ఎంట్రీపై వస్తున్న వార్తలు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మెగాస్టార్ చిరంజీవి, యంగ్ టైగర్ ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోల సరసన నటించి మంచి గుర్తింపు పొందిన సమీరా, పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైంది. అయితే ఇప్పుడు మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు ఓ క్రేజీ ప్రాజెక్ట్‌ను ఎంపిక చేసుకున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఓ స్టార్ హీరో సినిమాలో సమీరా రెడ్డి కీలకమైన పాత్రలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి.గతంలో కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్‌గా అలరించిన సమీరా, ఇప్పుడు తన వయస్సు, అనుభవానికి తగిన ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. పేరు కోసం కాకుండా, కథలో బలం ఉన్న పాత్రలకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు సమాచారం. సినిమాలకు దూరంగా ఉన్న సమయంలో కూడా సమీరా రెడ్డి అభిమానులతో టచ్‌లోనే ఉంది. బాడీ పాజిటివిటీ, మాతృత్వం, ఫిట్‌నెస్ వంటి అంశాలపై ఆమె పంచుకున్న వీడియోలు నెటిజన్లను ఆకట్టుకున్నాయి. సెలబ్రిటీ హోదాను పక్కన పెట్టి తన వ్యక్తిగత అనుభవాలను నిజాయితీగా పంచుకోవడంతో ఆమెకు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇప్పటికే పలువురు సీనియర్ హీరోయిన్లు సెకండ్ ఇన్నింగ్స్‌లో సక్సెస్ సాధిస్తున్న నేపథ్యంలో, సమీరా రీ-ఎంట్రీపై కూడా అంచనాలు పెరిగాయి. ఈ సినిమా ఆమె కెరీర్‌లో ఒక మలుపుగా నిలుస్తుందని భావిస్తున్నారు. అయితే ఆమె నటిస్తున్న ఆ స్టార్ హీరో సినిమా ఏది? అందులో ఆమె పాత్ర ఎలా ఉండబోతోంది? వంటి వివరాలు త్వరలోనే అధికారికంగా వెలువడనున్నాయి. మొత్తానికి, సమీరా రెడ్డి రాకతో టాలీవుడ్‌లో సీనియర్ నటీమణుల హవా మరింత పెరగనుందని అభిమానులు ఆశిస్తున్నారు.




## రామ్ చరణ్ పెద్ది రిలీజ్.. ఆ డేట్‌నే ఫిక్స్ చేశారా?

రామ్ చరణ్ హీరోగా వస్తోన్న రూరల్ స్పోర్ట్స్ డ్రామా పెద్ది. ఈ మూవీకి ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్నారు. ఓ ఐటమ్ సాంగ్ మినహా దాదాపు షూటింగ్ అంతా పూర్తయింది. ఇప్పటికే రిలీజ్ కావాల్సిన ఈ మూవీ రెండోసారి కూడా వాయిదా పడింది. ఏప్రిల్ 30న థియేటర్లలోకి రావాల్సిన పెద్దిని జూన్‌కు షిఫ్ట్ చేశారు. అయితే రిలీజ్ తేదీని మాత్రం అఫీషియల్‌గా ప్రకటించలేదు. దీంతో పెద్ది విడుదల తేదీపై నెట్టింట చర్చ మొదలైంది. ఈ మూవీ రిలీజ్ డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పెద్దిని జూన్ 25న విడుదల చేస్తారని లేటేస్ట్ టాక్. త్వరలోనే దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కూడా రానుందన్న వార్త హల్‌చల్ చేస్తోంది. ఈ విషయంపై ఇప్పటి వరకు పెద్ది మేకర్స్ స్పందించలేదు. రాబోయే రోజుల్లో పెద్ది రిలీజ్ డేట్‌పై క్లారిటీ రానుంది. కాగా.. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీలోని స్పెషల్ సాంగ్ కోసం శృతి హాసన్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

## 'జెట్లీ' ట్రైలర్ విడుదల..

హైదరాబాద్: స్టార్ కమెడియన్‌గా టాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన సత్య, ఇప్పుడు హీరోగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జెట్లీ'. రితేశ్ రానా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. పూర్తిస్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ ట్రైలర్, చూసిన వారిని కడుపుబ్బా నవ్విస్తోంది. ట్రైలర్ ఆద్యంతం సత్య తనదైన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్లు, పోస్టర్లు సినిమాపై ఆసక్తిని పెంచగా, ఇప్పుడు ట్రైలర్‌తో అంచనాలు మరింత పెరిగాయి.



## ప్రెగ్నెన్సీలో దీపికా సాహసం.. 'కింగ్' కోసం భారీ యాక్షన్ సీన్స్!

బాలీవుడ్ కింగ్ షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్‌ల క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'కింగ్'. ఈ సినిమాలో షారుక్‌కు జోడీగా దీపికా పదుకొణె నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఆమె ప్రస్తుతం గర్భవతి కావడంతో ఈ సినిమాలో తన యాక్షన్ సన్నివేశాలకు మేకర్స్ కాస్త విరామం ఇస్తారని అందరూ భావించారు. కానీ, అందరి అంచనాలను తలకిందులు చేస్తూ, దీపికా ఏప్రిల్ 21, 22 తేదీల్లో జరిగిన షూటింగ్ షెడ్యూల్‌లో అత్యంత భారీ పోరాట సన్నివేశాల్లో పాల్గొన్నట్లు సమాచారం. చిత్రబృందం ప్రత్యేకంగా రూపొందించిన సెట్‌లో ఆమె ఎంతో ఉత్సాహంగా ఈ యాక్షన్ సీన్స్‌ను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, త్వరలోనే సుమారు ఎనిమిది మంది ఫైటర్లతో కూడిన మరో భారీ పోరాట ఘట్టాన్ని ఇసుకలో చిత్రీకరించేందుకు సిద్ధార్థ్ ఆనంద్ ప్రణాళికలు సిద్ధం చేశారు. షారుక్, దీపికా ఇద్దరి కాంబినేషన్‌లో రానున్న ఈ ఇసుక పోరాటం సినిమాకే హైలెట్‌గా నిలవనుందట. ఇక సినిమా వాయిదా పడుతుందేమో అన్న సందేహాలకు తెరదించుతూ, డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు మేకర్స్ తాజాగా ఒక ప్రత్యేక వీడియో ద్వారా స్పష్టం చేశారు. దీంతో ఈ ఏడాది చివరలో 'కింగ్' బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని అభిమానులు ఖరారు చేసుకున్నారు.

## రాజశేఖర్ చేయాల్సిన 'ఠాగూర్'.. అలా చిరంజీవి చేతుల్లోకి



'ఠాగూర్' పేరు చెప్పగానే మెగాస్టార్ చిరంజీవి గుర్తొస్తారు. ఇందులో ఆయన చెప్పిన డైలాగ్స్, అద్భుతమైన యాక్టింగ్ మరోసారి మదిలో మెదులుతాయి. చెప్పాలంటే చిరు కెరీర్‌లోనే మైలురాయి లాంటి సినిమా ఇది. అయితే ఇదో రీమేక్ అని చాలామందికి తెలీదు. అలానే రాజశేఖర్ చేయాల్సిన ఈ మూవీ.. చిరంజీవి చేతుల్లోకి వచ్చిందనే సంగతి కూడా ఇప్పటి జనరేషన్‌లో చాలామందికి తెలిసి ఉండకపోవచ్చు. ఇప్పుడీ విషయంపై స్వయంగా రాజశేఖర్ స్పందించారు. అప్పట్లో ఏం జరిగిందో బయటపెట్టారు. "ఠాగూర్' నేను కొనుక్కున్న సినిమా. అడ్వాన్స్ అంతా ఇచ్చేశా. నిర్మాత నా ఫ్రెండే కదా అని ?అగ్రిమెంట్ చేసుకోలేదు. ఠాగూర్ మధు ఉన్నారు కదా! చిరంజీవి కోసం ఆయన వెళ్లి, ప్రొడ్యూసర్‌ని కలిసి ఎక్కువ డబ్బులిస్తానని చెప్పి పట్టుకెళ్లిపోయారు. నేను అగ్రిమెంట్ చేయలేదు కాబట్టి నాకు ఇవ్వలేదు. ఇది జరిగింది' అని రాజశేఖర్ అప్పటి సంగతులు గుర్తుచేసుకున్నారు. శంకర్ దర్శకత్వంలో అర్జున్ చేసిన 'జెంటిల్మన్' సినిమా కూడా తానే చేయాలని.. కానీ 'అల్లరి ప్రియుడు' షూటింగ్ టైంలోనే ఆ అవకాశం రావడంతో తప్పక వదులుకున్నానని రాజశేఖర్ చెప్పారు. దీనిబట్టి అర్థమైంది ఏంటంటే.. సినిమా ఇండస్ట్రీలో తెర వెనక చాలా జరుగుతుంటాయి. కాకపోతే అప్పుడు సోషల్ మీడియా లాంటివి లేకపోవడం నిజాలు బయటకు రాలేదు. ఇప్పుడు ఈయనే చెప్పడంతో జరిగింది ఇది అని అందరికీ క్లారిటీ వచ్చింది. తమిళంలో విజయకాంత్ హీరోగా ఏఆర్ మురగదాస్ దర్శకత్వంలో 'రమణ' సినిమా వచ్చింది. ఇది బ్లాక్‌బస్టర్ కాగా తెలుగులో దీన్నే 'ఠాగూర్'గా రీమేక్ చేశారు. వివి వినాయక్ దర్శకత్వం వహించారు. ఇక్కడ కూడా అద్భుతమైన ఆదరణ దక్కించుకుంది. సూపర్‌హిట్‌గా నిలిచింది. ఒకవేళ ఇది రాజశేఖర్ చేసుంటే ఎలా ఉండేదో మరి?

# తిరుమల శ్రీవారి సేవలో టాలీవుడ్ డైరెక్టర్



టాలీవుడ్ డైరెక్టర్ బాబీ దంపతులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతర వీరికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక బాబీ సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం చిరంజీవితో జతకట్టారు. వాల్తేరు వీరయ్య హిట్ తర్వాత మరోసారి ఈ కాంబో రిపీట్ కానుంది. బాబీతో 'మెగా 158' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కించనున్న చిత్రం వచ్చే నెలలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టైటిల్ కాకాజీ అని ఫిక్స్ చేశారని టాక్ వినిపిస్తోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,